ఇష్టపూరితమైన "శ్రీ"
బంగారుపూత బాత్రాలు
5 సంవత్సరముల పూచి
అన్ని షాపులలో దొరుకును

ఆంధ్రపత్రిక

"సిద్ధ మకరధ్వజ"
ఎస్. ఎస్. సేథ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 10, రోయపేట్ హైరోడ్, మద్రాస్-1

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 138 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 18-8-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

బుడమేటి రిజర్వాయర్‌పై "పిరమణి, మంజూరు"లేని ఆసక్తి

నిర్మాణానికి అన్ని ఆమోదాలు లభించినట్లు మంత్రి ఒప్పుకోలు

అయితే అపులు చేయాల్సింది రాష్ట్రప్రభుత్వం కాబట్టి మరొకసారి పరిశీలించి నిర్ణయిస్తారు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 17 : "బుడమేటి రిజర్వాయరు పథకాన్ని విరమించనూ లేదు, మంజూరు చేయనూ లేదు. ఈ సమస్యపై ప్రభుత్వం ఆసక్తితో ఉన్నది. నిర్ణయాలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వమంతటిది. వచ్చేనెల మొదటి వారంలో, వీలైతే ముఖ్యమంత్రి వెంట, బుడమేటి ప్రాంతానికి వెళ్ళి, రిజర్వాయరు పథకం విషయం మరికొంత పరిశీలిస్తాను" అని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యివాళ శాసనసభలో చెప్పారు.

శ్రీ వెలంకి విశ్వేశ్వరరావు: బుడమేటి రిజర్వాయరు, మళింపు పథకాలు రాష్ట్రపరదల నివారణమండలి ఆమోదించినవి కదా? అయితే ఎప్పుడు ఆమోదించింది.

జవాబు: ఆమోదించింది. 1955 అక్టోబరు 24 న జరిగిన ప్రథమ సమావేశంలో.

ప్రశ్న: అవి పథకాలను భారత ప్రభుత్వం ఆమోదానికి ఎప్పుడు పంపారు?

జవాబు: 1955 ఆగస్టులో ఉజ్జాయింపు అంచనాలతో కేంద్ర పరదల నివారణ మండలి రిజర్వాయరు, మళింపు పథకాలను ఆమోదించినమాట నిజమే.

ప్రశ్న: అయితే ఎప్పుడు.

జవాబు: 1956 అక్టోబరులో.

ప్రశ్న: ఈ రెండు పథకాలను ఆమోదించడానికి కేంద్రం డబ్బు మంజూరు చేసినట్లు నిజమేనా?

జవాబు: అవును. కేంద్రప్రభుత్వం అట్లు మంజూరుచేసింది.

ప్రశ్న: కేంద్రప్రభుత్వం ఆమోదించిన తరువాతకూడా, బుడమేటి రిజర్వాయరు నిర్మాణాన్ని రాష్ట్రప్రభుత్వం వాయిదావేసిన విషయం యదార్థమేనా?

జవాబు: అవును.

ప్రశ్న: ఎందుచేత.

జవాబు: పరదల నివారణ పథకాన్ని రాష్ట్ర పరదల నివారణ మండలి, అప్పటి మంత్రుల కోసం కేంద్ర ప్రభుత్వం, మరి పరదల నివారణ పథకాన్ని ఆమోదించినా, డబ్బు ఖర్చుకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి పథకాన్ని అమలు జరపాల్సినది రాష్ట్ర ప్రభుత్వము. పరదల నివారణ పథకాలు రాష్ట్రానివి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి అనే విషయంలో చాలా అస్పష్టత ఉన్నది. ఈ విషయాన్ని పరిశీలిస్తాను. పరిశీలించి నిర్ణయము తీసుకొంటాను.

శ్రీ కాశీశ్వరరావు: బుడమేరు ప్రాజెక్టు పరదల నివారణ ప్రాజెక్టుగా ప్రత్యేక ప్రాధాన్యం యిచ్చి నిర్వహిస్తారా?

శ్రీ సంజీవరెడ్డి: పరద వచ్చినప్పుడు చూచాను. ఇందులోగల సాధక బాధకాలు అర్థం చేసుకోకపోవడంవల్ల అవస్థ పడుతున్నది. పరద కారణము బుడమేటి నీరు సరిగా కొల్లేరులోకి పోవటానికి మూరిము సరిగా లేకపోవడం మొదటిది. కొల్లేరుముంపు తగ్గితేతప్ప, పరదబాధ తగ్గదు. ఏమైనా ప్రాధాన్యం ఉన్నది గాబట్టి యీ బుడమేటి మళింపు పథకాన్ని అన్నిటికంటె ముందు ప్రారంభించాము.

శ్రీ వావిలాల: పరద నివారణకు కేంద్ర ప్రభుత్వము గ్రాంటు యిస్తున్నదని తెలుస్తున్నది. ఇస్తున్నదా?

శ్రీ సంజీవరెడ్డి: గ్రాంటు ఏమీ యివ్వరు. అంతా అప్పుతో కూడిన అప్పే. పెట్టుబడి ఒకటవలేదీ, వాలవలేదీలలో వీలుకుంటే, ముఖ్య మంత్రితో కూడా వెళ్ళి పరిశీలించి ఏమి చేయాలో ఆలోచిస్తాను.

శ్రీ దాతార్ రాజ్యసభలో రాష్ట్రాల బిల్లును చర్చించవలసిందిగా కోరుతూ నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ఈ వ్యవస్థీకరణం పూర్తి అయిన అనంతరం ప్రాంతీయ మండలులు అమలులోకి వస్తాయి. అప్పుడు అవి పరిపాలన వ్యవహారాల విచారణచేస్తాయి. అదీకాక ఈ బిల్లుమూలంగా ఏర్పడుతున్న కొత్త రాష్ట్రాలు పరస్పరం చర్చించుకోవచ్చు. ఒప్పందాలకు రావచ్చు" అని కూడా ఆయన చెప్పారు.

బొంబాయివిషయంలో లోక్ సభ చేసిన నిర్ధారణాన్ని గూర్చి మాట్లాడుతూ, దీనితో ఒక జటిలమైన సమస్య శాశ్వతంగా తీరిపోయిందని, లోక్ సభలో అత్యధిక సంఖ్యాకులు దాన్ని బలపరచాలని చెప్పారు.

చర్చ ప్రారంభం కాకముందు కమ్యూనిస్టు వాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా సభాగౌరవ సంబంధి అభ్యంతరాన్ని ఒకదాన్ని లేవదీశారు. "స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధానమంత్రి బొంబాయి నిర్ధారణాన్ని పార్లమెంటు నిర్ణయం అన్నారు. ఈ సభ ఇంకా ఈ నిర్ధారణాన్ని ఆమోదించలేదు. ప్రధాని మాటలు ఈ సభను కించపరుస్తున్నవి కావడంలేదా" అని ఆయన ప్రశ్నించారు. సభాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ కల్పించుకొని, పార్లమెంటు అంటే లోక్ సభ ఒకటే కాదని, ఈ సభ గూడా అవి అర్థమే పని, అటువంటి అర్థంలోనే ప్రధాన మంత్రి మాట్లాడి వుంటారని అన్నారు.

ఇంతలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు శ్రీ గుప్తా ఆపాదనలను విమర్శిస్తూ మాట్లాడారు. సభాధ్యక్షుడు కేశీయ వ్యవహారాల మంత్రి బిల్లు తీర్మానాన్ని సభ ముందువుంచ వలసిందిగా కోరారు.

సరిహద్దు సంఘాలు అవాంఛనీయం

ప్రాంతీయ మండలులు కానీ, పరస్పర చర్చలు కానీ చాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16 : దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య సరిహద్దులను గురించి వచ్చే తగాదాలను పరిష్కరించడానికి సరిహద్దు సంఘాలను వెయ్యడం ఉచితం కాదని భారత ప్రభుత్వం భావిస్తున్నదని, సరిహద్దు తగాదాలలో దేశ ఆర్థికాభివృద్ధికి అవరోధం కలగరాదని ప్రభుత్వ ఉద్దేశమని దేశీయాంగ వ్యవహారాల మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు రాజ్యసభలో విశదంచేశారు.

శ్రీ దాతార్ రాజ్యసభలో రాష్ట్రాల బిల్లును చర్చించవలసిందిగా కోరుతూ నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ఈ వ్యవస్థీకరణం పూర్తి అయిన అనంతరం ప్రాంతీయ మండలులు అమలులోకి వస్తాయి. అప్పుడు అవి పరిపాలన వ్యవహారాల విచారణచేస్తాయి. అదీకాక ఈ బిల్లుమూలంగా ఏర్పడుతున్న కొత్త రాష్ట్రాలు పరస్పరం చర్చించుకోవచ్చు. ఒప్పందాలకు రావచ్చు" అని కూడా ఆయన చెప్పారు.

బొంబాయివిషయంలో లోక్ సభ చేసిన నిర్ధారణాన్ని గూర్చి మాట్లాడుతూ, దీనితో ఒక జటిలమైన సమస్య శాశ్వతంగా తీరిపోయిందని, లోక్ సభలో అత్యధిక సంఖ్యాకులు దాన్ని బలపరచాలని చెప్పారు.

చర్చ ప్రారంభం కాకముందు కమ్యూనిస్టు వాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా సభాగౌరవ సంబంధి అభ్యంతరాన్ని ఒకదాన్ని లేవదీశారు. "స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధానమంత్రి బొంబాయి నిర్ధారణాన్ని పార్లమెంటు నిర్ణయం అన్నారు. ఈ సభ ఇంకా ఈ నిర్ధారణాన్ని ఆమోదించలేదు. ప్రధాని మాటలు ఈ సభను కించపరుస్తున్నవి కావడంలేదా" అని ఆయన ప్రశ్నించారు. సభాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ కల్పించుకొని, పార్లమెంటు అంటే లోక్ సభ ఒకటే కాదని, ఈ సభ గూడా అవి అర్థమే పని, అటువంటి అర్థంలోనే ప్రధాన మంత్రి మాట్లాడి వుంటారని అన్నారు.

ఇంతలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు శ్రీ గుప్తా ఆపాదనలను విమర్శిస్తూ మాట్లాడారు. సభాధ్యక్షుడు కేశీయ వ్యవహారాల మంత్రి బిల్లు తీర్మానాన్ని సభ ముందువుంచ వలసిందిగా కోరారు.

ఇరాక్ తల్లుకుంటే పెట్రోల్ కదలదు

ఒక్క రోజు సమ్మెతో బ్రిటన్‌కు ఒకపాఠం

బాగ్దాద్, ఆగస్టు 17 : లండన్‌లో ప్రారంభమైన సూయజ్ సభవట్ల అసమ్మతి సూచకంగా నిన్న సిరియాలో పంపింగ్ స్టేషన్లలో కార్మికుల సమ్మెవల్ల ఇరాక్‌లోని పైప్ లైన్‌లలో పెట్రోల్ రవాణా నిన్న రోజంతా స్తంభించిపోయింది.

ఈ పైప్ లైన్లు సిరియానుంచి ఇరాక్‌గుండా పెట్రోల్‌ను రవాణా చేస్తాయి.

రేపు తిరిగి పెట్రోల్ సరఫరా అవుతుందని ఇరాక్ పెట్రోలియం కంపెనీ అధికార్లు ఆశిస్తున్నారు.

ఇరాక్ దేశం అంతటా నిన్న సమ్మె జరిగింది. కాని ఎక్కడా అల్లర్లు, ఇతర సంఘటనలు సంభవించలేదు.

ఈజిప్టు దేశం అంతటా నిన్న సమ్మెవల్ల రవాణా, వ్యాపారం అన్నీ స్తంభించిపోయాయి.

సరిగ్గా లండన్ సభ ప్రారంభిస్తున్న సమయంలో దేశం అంతటా కార్మికులు అయిదు నిమిషాలు మౌనం వహించి తమ నిరసన తెలియపరిచారు.

నిన్నటి సమ్మె అట్లాంటిక్ కోస్తా మొదలు పర్షియా సింధు శాఖవరకూ అరబ్ దేశాలన్నిటిలో వ్యాపించింది.

కాని సూయజ్ కాలువలోమాత్రం ఓడల రాకపోకలు నిలిచిపోలేదు. అయితే అలెగ్జాండ్రియాలో రేవు కార్మికుల సమ్మెమూలంగా అరడజను దేశాలకు చెందిన నౌకలు నిలిచిపోయాయి.

ఈజిప్టులో దాదాపు మూడులక్షల మంది ఉద్యోగులు కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

కైరో, అలెగ్జాండ్రియా, ఇస్మైలియా, పోర్టుసయీద్‌లలో బస్సులు ట్రాక్టీలుకూడా నిలిచిపోయాయి. దేశమంతటా రైళ్లు నిలిచిపోయాయి.

కైరో విమానాశ్రయంలో నిన్న విమానాల రాకపోకలు సాగలేదు.

ఆహారం నిరాకరించిన శరణార్థులు

గాజావద్ద 2 లక్షలమంది పాలస్తీనా అరబ్ శరణార్థులు సమితి సహాయసంస్థ వదనుంచి నిన్న ఆహారవస్తువుల కేటాయింపు తీసుకోలేదు.

జోర్డాన్ దేశం అంతటా ఉద్యోగులు కార్మికులు సమ్మె జరిపి ఊరేగింపులు నడిపారు. ఉదయం అయిదు నిమిషాలు దేశంఅంతటా అందరూ మౌనదీక్ష వహించారు.

విశేష రాయబార కార్యాలయాల వద్ద జోర్డాన్ ప్రభుత్వం కాపలా వుంచింది.

జార్జాత్యులు నిన్నటి దినాలలో సమ్మెలు జరిపి ఆందోళన కలిగించినందుకు జోర్డాన్ పత్రికలు విమర్శించాయి.

లెబనాన్‌లో కూడా సమ్మె జరిగింది. రవాణా, వ్యాపారం అంతా స్తంభించిపోయింది.

బెరూట్‌లో కొన్ని వేలమంది నాసర్‌కు జయధ్వానాలు చేస్తూ ఊరేగింపులు నడిపారు. పాశ్చాత్య రాయబార కార్యాలయాల రక్షణకు పోలీసు దళాలను ఉంచారు.

ట్యునీషియా అంతటా నిన్న ఒక గంటసేపు అందరూ సమ్మెచెయ్యాలని అన్ని రాజకీయపక్షాలూ ఆదేశించాయి.

సూయజ్‌లో రవాణా మందగింపు

లండన్, ఆగస్టు 17 : ఓడలుపడిపే వారికుల్లో 14 మంది యూరోపియన్లూ సెలవుమీద యూరప్ వెళ్ళి తిరిగి రానందువల్ల, రవాణా మందగించిందనీ, సూయజ్ కాలువలో ఉత్తరం నుంచి దక్షిణానికి పోయే నౌకలను రోజుకి రెండుసార్లకి బదులు ఇకనుంచి ఒక్కసారే నడపవలసి వస్తున్నదనీ లండన్‌లో ఈజిప్టు రాయబార కార్యాలయం ప్రకటించింది.

మొన్నటిరోజున కాలువలో 43 ఓడలు నడిచాయి.

పాతికంపెని ఇచ్చిన ప్రకారమే కాంతి ఈజిప్టియన్ కంపెనీకూడా అన్ని సౌకర్యాలూ, చేతనలా యథాప్రకారం ఇస్తుందని కూడా ఈజిప్టు రాయబార కార్యాలయం ప్రకటించింది. అందరికీ ఎప్పటిమాదిరే ఉద్యోగంలో ఉంచుతారని హామీ ఇచ్చారు.

సైప్రస్ ఉద్యమం ఆపాలని ఆదేశం

సైప్రస్, ఆగస్టు 16 : బ్రిటిష్ పాలకులపై 16 నెలలుగా సాగిస్తున్న విప్లవోద్యమాన్ని నిలిపివేయవలసిందిగా గ్రీకు అనుకూల విప్లవసంస్థ "యోకా" ఆదేశించింది.

విప్లవకారుడు "డిగెనిస్" పేరుతో కరపత్రాలు నికోసియా పీఠభూమిలో కనిపించాయి. ఈ కరపత్రాలు సమ్మతిగనవేనని బ్రిటిష్ అధికారులు వ్యాఖ్యానించారు.

1956 ఏప్రిల్ 1 నుంచి యీ ఉద్యమం ప్రారంభమైనది. 70 మందిని విప్లవకారులు చంపివేశారు.

సూయజ్ సభ:

అంతర్జాతీయాధికారానికి డలెస్ చతుసూత్ర పథకం

కాలువపై ఈజిప్టు పెత్తనం కూడదని వాదం; శ్రీ మీనన్ రాజీ ప్రతిపాదించగలడని వార్తలు

లండన్, ఆగస్టు 17 : సూయజ్ సమస్యపై బ్రిటన్ ఆహ్వానంపై 22 రాజ్యాల ప్రతినిధుల సమావేశం ఇక్కడ నిన్న ఉదయం సమరసభావంతో ప్రారంభమై, తొంభై నిమిషాలలో సభా నిర్వహణ విధానంపై స్థూలంగా అంగీకారానికి వచ్చింది.

మధ్యాహ్నం జరిగిన సభలో అమెరికా విదేశాంగమంత్రి సూయజ్ కాలువపై అంతర్జాతీయాధికారం ఎందుకు విధించాలంటున్నారో తమ వాదాన్ని వివరించి, ఇలా విధించడానికి నాలుగు సూత్రాలు ప్రాతిపదికగా నాలుగు అంశాల పథకం ఒకదాన్ని సభలో ప్రతిపాదించారు.

ఇతర రాజ్యాలేవైనా ప్రతిపాదనలు సూచించదల్చుకున్నాయేమో నిన్న ఎవరూ సూచించలేదు, కాని ఎవరైనా సరే ఎప్పుడైనా సరే ప్రతిపాదనలు చేసే అవకాశం మిగుల్చుకున్నారు.

సూయజ్ కాలువను ఈజిప్టు ప్రభుత్వం జాతీయం చేసినందుకు అసమ్మతి ప్రకటించి, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాల విదేశాంగమంత్రులు ఈ అంతర్జాతీయ సమావేశాన్ని జరుపుతున్నారు. సూయజ్ కాలువలో రవాణాను నిర్వహించడానికి అంతర్జాతీయ అధికారాన్ని నెలకొల్పే ఉద్దేశంతో ఈ మూడుదేశాలూ ఈ సమావేశాన్ని జరుపుతున్నాయి మూడురాజ్యాల తీరుపూ బ్రిటన్ మొత్తం 21 రాజ్యాలకు ఆహ్వానాలు పంపింది. ఈజిప్టు, గ్రీస్ మినహా మిగతా 19 దేశాలూ సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించాయి. ఇవి ఆహ్వానించినదేశాలూ మొత్తం 22 రాజ్యాల సమావేశం నిన్న ఉదయం లండన్‌లో లాంకాస్టర్ హౌస్‌లో ప్రారంభమయింది.

అయితే సమావేశంలో పాల్గొనేముందు భారతదేశం, రష్యా మొదలైన కొన్ని దేశాలు పాశ్చాత్యుల అంతర్జాతీయాధికార ప్రతిపాదనకు సమ్మతించని వారనుపించే వచ్చాయి.

సమావేశాన్ని నిన్న ఉదయం బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్ ప్రారంభించేశారు. సభకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ అధ్యక్షత వహించారు.

దక్షిణ ప్రాకారంగాఉన్న ఒక పెద్ద మేజాచుట్టూ దేశ వారుల అకారక్రమంలో ఆయాదేశాల ప్రతినిధులు స్థానాలను ఏర్పాటుచేశారు.

సభను ప్రారంభిస్తూ శ్రీ ఈడెన్, ద్వితీయ ప్రపంచ యుద్ధం తరవాత జరిగిన పెద్దతరహాదార్లలో ఇదొకటి అన్నారు.

సూయజ్ కాలువపై అంతర్జాతీయ యాజమాన్యం విధించే ఏదో ఒక కార్యవిధానాన్ని రూపొందించవలసిందని సమావేశప్రతినిధులకు శ్రీ ఈడెన్ విజ్ఞప్తి చేశారు.

తరువాత సభాధ్యక్షుని ఎన్నిక, సభా నిర్వహణవిధానం, దర్శనీయాంశాల నిర్ణయాలపై చర్చ జరిగాయి.

బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ సమావేశానికంతటికీ అధ్యక్షునిగా ప్రతిపాదించారు.

వివాదంలో బ్రిటన్ ఒక పక్షానికి చెందినదైనందువల్ల శ్రీ కృష్ణమేనన్ వంటి తటస్థరాజ్య ప్రతినిధి అధ్యక్షత వహించడం మేలని రష్యా విదేశాంగ మంత్రి శ్రీ షెపీలావ్ సూచించారట.

కాని సూయజ్ కాలువలో రవాణా అన్ని దేశాలకూ సంబంధించినదేనని బ్రిటిష్ మంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ జవాబిచ్చారట.

అన్ని దేశాలకూ ఆతిథ్యమిచ్చిన బ్రిటన్ ప్రతినిధి అధ్యక్షత వహించాలని సమావేశ కార్యక్రమం చూడాడు

చెప్పినమాట వినని విమానం

పాండిచ్చేరి, ఆగస్టు 17 : రేడియోతో అదుపు [illegible] నడిచే ఒక విమానం [illegible] అదుపు తప్పి లాస్ ఎంజిలీస్ నగరంపై రెండు గంటలు విహారం చేసింది.

అమెరికా వైమానిక దళానికి చెందిన ఆకాశ [illegible] దాన్ని కాల్చివేయాలని ఆకాశంలో [illegible] యాయి. కాని [illegible] ఆ చెప్పినమాట [illegible] నాకి తగలకుండా, [illegible] మూడు ఊళ్లపై [illegible] తిన్నాయి. ఒక [illegible] పిల్లలు వెళ్తున్న కారు [illegible] మయింది. ఎవ్వరూ [illegible] తిన లేదు. కాని [illegible] గంద్రగోళ [illegible] లెత్తారు. ప్రక్కనుం[illegible] అంటుకుంది.

చివరకు ఆ చెప్పినమాట వినని విమానం, పెట్రోలు అయిపోయినందువల్ల ప్రక్కన ఉన్న ఎడారిలో కూలిపోయింది.

ఎథెన్స్, ఆగస్టు 17 : రాయబార సంబంధాలు ఏర్పరుచుకోవాలనే ఉద్దేశంతో మే నెలనుంచీ గ్రీస్, రుమేనియా ప్రభుత్వాల మధ్య సాగుతున్న రాయబారాలు విఫలమై పోయినట్లు విదేశాంగ మంత్రి ప్రకటించా[illegible]

'బళ్లారి' ప్రస్తావన ఉండదనలేదు

ఏదీ ఖరారు కాదని ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, ఆగస్టు 17: బళ్లారి సమస్యను మళ్ళా ప్రస్తావించబోమని ఆంధ్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికి ఎలాంటి మాట యివ్వలేదు అని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ ఎన్. పి. రేడ్డి: బళ్ళారి సమస్య ఇక తీరిపోయినట్లేనని ప్రభుత్వం భావిస్తున్నదా?

ముఖ్యమంత్రి: మన ప్రధాన మంత్రి అన్నట్లు రాజకీయాలలో ఏదీ ఖరారైనట్లు కాదు.

శ్రీ తిమ్మయ్యశెట్టి: ఆదోని బళ్ళారి మధ్య సరిహద్దుప్రాంతంలో వున్న తెలుగువారుల సంగతి ఏమిటి?

ముఖ్యమంత్రి: వాళ్ళ సమస్య బళ్ళారితో ముడిపడి ఉన్నది. బళ్ళారి సమస్య పరిష్కారమైతే అదీకూడా సమసి పోతుంది.

శ్రీ వావిలాల: బళ్ళారి ఎన్నిక ఫలితం గా, రూపనగుడి, మోక, బళ్ళారి పట్టణం, బళ్ళారిఫోర్టులలో ఆంధ్రులు ఎక్కువగావున్నట్లు తేలింది. కాబట్టి, బళ్ళారిసమస్యను మళ్ళీ ప్రభుత్వం ప్రస్తావిస్తుందా?

ముఖ్యమంత్రి: శ్రీ కాశీశ్వరరావు తీర్మానం ఒకటి ఈ సభలోనుంచి వస్తుంది. ఆ సంగతి అప్పుడు చూద్దాం.

ఆంధ్ర ముద్రాసు సరిహద్దులు విషయమై మద్రాసు ప్రభుత్వంతో గాని, భారతప్రభుత్వంతో గాని ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

నూతన జీవితము, ఆకారము
అరిగిపోయిన మీ టైర్లకు ఇవ్వండి
కాలికట్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ,
బందర్‌రోడ్డు విజయవాడ-2

ఆంధ్రా కిసాన్ స్పెషల్ నెం. 2
35 కేంద్రములు 5000 మైళ్లు 43 దినములు
20. 9. 1956 న ఆదకాపల్లి నుండి బయలుదేరి, తిరిగి 1-11-1956 న ఆదకాపల్లి చేరును. గత సంవత్సరము స్పెషల్ రైలుబండి నడిపించిన స్టీరింగ్ కమిటీలో గల ప్రముఖ వ్యక్తులచేతనే ఈ సంవత్సరము కూడ నడిపింపబడును. 3-వ తరగతి టిక్కెట్టు రెండువూటలు భోజనముతో రూ 200/- మాత్రమే. భారతదేశములో గల భాగ్యనగరాలలో హైదరాబాద్ వంటి ప్రాచీనపురులు, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, హైదరాబాదు వంటి నగరములు, సింధ్రీ ఎరువులు ఫ్యాక్టరీ, నిత్తిరంజన్ రైలు యింజనుల ఫ్యాక్టరీ, టాటానగర్ ఉక్కు, కర్మాగారము మున్నగు పారిశ్రామిక కేంద్రములు. ఫుజ్జయిని ఆగ్రా, అమృతసర్ వంటి చారిత్రాత్మక స్థలములు, బరోడా, గ్వాలియర్, భోపాల్ వంటి సంస్థానముల ముఖ్యపట్టణములు, పండరీపురం, షిర్డీ (సాయిబాబా) మధురా హరిద్వార్, పురుషోత్తము, అయోధ్య, ప్రయాగ, కాశీ, పూరీ, సింధనలం వంటి పుణ్యక్షేత్రములు, కృష్ణ, గోదావరి, యమునా, గంగ మున్నగు పుణ్యతీర్థములు మొదలగునవి కలవు.
30. 9 1956 లోగా టిక్కెట్టు: 1.5 రూ. 50.0.0 వెల్లించి రిజర్వు చేసుకొనవలెను. పూర్తి వివరములు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయము వద్ద గల కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.
వి. వి. రమణ M. A. (M. P.)
చైర్మన్, స్టీరింగ్ కమిటీ

వరంగల్లులో ఇంజనీరింగ్ కళాశాల

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, ఆగస్టు 15 : వరంగల్లులో "ఇంజనీరింగ్ కళాశాల" కూడా నెలకొల్పడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయము, ప్రభుత్వమూ ఆలోచిస్తున్నవని తెలుస్తున్నది.

ఈ కళాశాలను కావలసిన సమీపానికి పట్టణాలలో పంగిలివారు తమ భవనాలను ఉచితంగా ప్రభుత్వానికి అప్పగించడానికి సిద్ధపడ్డారని ఆ భవనాలను పరిశీలించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ సూరి భగవంతం ఈనెల 27 తేదీన వస్తున్నారని తెలుస్తున్నది.

శ్రీ మ. రామమోహన్‌రావుగారి

"పీ స్వరాలు"

1947 నాటి తెలంగాణా పరిస్థితులను చిత్రించే స్వతంత్ర నవల. అన్ని పత్రికలు ప్రశంసించిన ఉత్తమ గ్రంథం.

"కళాదృష్టితో చూచిన ఇది ఉత్తమ శ్రేణి నవల." "కృష్ణాపత్రిక-250 పుటలు రు. 2-4-0. ప్రతులకు: మ. రామమోహన్ రావు నిలాంధ్ర, విజయవాడ-2.

తేజుకు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబుకోర్టు A. C. 78/56.

వాది:-విశ్వనాథం సా॥ మారుతేరు.

ప్రతివాది:-హరపాతి అన్నపూర్ణమ్మ

వాది చేయించిన అడ్వర్టయిజు మెంటు.

ప్రతివాదిపైన వాది ప్రోనోటునుబట్టి తేలిన సదరు దావా ది 28-8-1956 నం॥రం తేదీకి వాయిదా అయినందున, ఆక్షేపణలు ఉన్నయెడల, ప్రతివాది సదరు వాయిదా, రోజు పగలు 10 గంటలకు సదరు కోర్టులో హాజరై, తెలియపర్చుకోవలెను.

తేదీ: 28-8-56 | (Sd) పోతాప్రగడ శ్రీరామారావు, వాదితరపు అడ్వకేటు.

ప్రకటన

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా పేరేచర్ల గ్రామ కాపురస్తుడు నేలపలి గోవిందయ్య కుమారుడు కోటయ్య తెలియజేయునది.

నేను నీతి పరుడను. నేను లోకులు చేసే మోసాలకు భాగీదారు కాలేను. నా బలగ గురించి గ్రామకాపురస్తులు, పోటు జంగాలవారి శ్రీరాములు 2 సందర్భములందు కోటయ్య 8 కంపలి మూరెళ్ళ కోటయ్య కుమారులు కుత్రిమముతో బ్యాంకు రుణములపయి నా ప్రేమ ముద్రలు వేసినారు. సదరు కాగితములు నా పేరు గాని వారి అనుచరులు గాని నిజముగా నిజపరచగల పత్రములు గాని, ప్రామిసరీనోట్లు గాని, ప్రాంశరీనోట్లు గాని పుట్టించి రుణాల అట్టిటి నన్ను పట్టుకొని బాధింపదలచినట్లు తెలిసి నన్ను బాధింపదలచినట్లు తెలిసి, కొండు చేయుచుండు మూలముగా అందరు తెలియగోరి.

ఇట్లు

నేలపల్లి కోటయ్య

తండ్రి తిరునాథు ఎల్. కంఠయ్య గారు.

MARK Ragolene

BAGIMALT

Best Beverage

(బీరుకంటే రాగిమాల్ట్)

మీకు మీ బిడ్డకు మరియు

H/S N. Kamatchi

Broadway, Madras.

రైల్వే

[illegible]

[illegible] రామాయణపురంలో [illegible] కాపురస్తుడు [illegible] కుమారుడు [illegible] తెలియజేయునది. [illegible] కాపురస్తులు [illegible] పెండ్లి [illegible] 7 వ తేదీ శుక్రవారం [illegible] పెండ్లి అందు [illegible] పెండ్లి [illegible] పెండెంటు, దక్షిణ [illegible] పైనమలకు [illegible] 7 వ తేదీ శుక్రవారం [illegible] పెండ్లి అందు [illegible] పెండెంటు, దక్షిణ రైల్వే, [illegible] ఏ దక్షిణ రైల్వే [illegible] చెల్లించి [illegible] బాకులు చేసి డివిజనల్ [illegible] పెండెంటు, దక్షిణ రైల్వే, [illegible] ఆఫీసుకుండి ఫారములు పొంద [illegible] అదనపు కాపీలను, ఒక్కొక్క [illegible] రు. 2 (రెండు రూపాయలు [illegible]) చెల్లించి ఉన్న రెండుల పొంద [illegible]. పెండరు ఫారములు ధర ఏ [illegible]లోనూ వాపసు యివ్వరు. [illegible]డరు ఫారము మూర్చుకోరాదు.

[illegible] పెండరు ఫారములు 1-9-1956 [illegible] తారీఖు రు. 8 గంటల వరకు జారీ [illegible]దరు.

[illegible] బయనా సొమ్ము రూ. 2000 [illegible] రూపాయల మా (త్రం) [illegible] చీఫ్ క్యాషియర్, దక్షిణ [illegible] మద్రాసు-2. సోమవారం సెప్టెం [illegible] తారీఖు మ. 12 గం. దాట [illegible] చెల్లించి, పొందిన రశీదును [illegible] పెండరుకు జతపర్చవలెను. పెండరుకు [illegible]క్కు, లేదా డిమాండ్ డ్రాఫ్టుగానీ జతపర్చరాదు—

5. పెండరులలో ఇన్ కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్ ను పెండరు దారులు పంపవలెను.

6. కంట్రాక్టు విలువలో 5% [illegible] సొమ్ముగా నిర్ణయింపబడినది. పెండరుదారులు, అమోదిం [illegible] పెండరు విలువలో 10% [illegible] డిపాజిట్ గా చెల్లించవలసి [illegible]ంది.

డివిజనల్ సూపరింటెండెంటు, [illegible] రైల్వే, బెజవాడ ఆఫీసువద్ద [illegible]రం సెప్టెంబరు 10 వ తారీఖు [illegible]. 12 గం.కు పెండరులు తెరి [illegible]

[illegible]మరమ్ కాంట్రాక్టు యొక్క [illegible] నిలువ రు. 40,500.

[illegible] సూపరింటెండెంటు [illegible]డరు అంకితరించుటకు ఏ కారణము వివరించక ఏ [illegible]గాని, దానిలోని భాగముగాని [illegible]టకు హక్కు కలిగి [illegible]. మతియు కనిపడు పెండ [illegible] పెండరు భాగముగాని [illegible] బాధ్యత వహింపరు.

ప్రతి వ్యక్తి ఇతరుల క్షేమాన్ని ఆశించాలి

అప్పుడు దేశాభ్యుదయం సుగమం

అని రాష్ట్రపతి ప్రబోధం

మధుర, ఆగస్టు 16: రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు భారత దేశాన్ని వివిధ రత్నాలతో పొదిగిన హారంతో పోల్చారు. తాను ఉపన్యసించనున్న సభికు వచ్చిన స్త్రీల మెడలలో హారాలను చూడగానే తనకు ఈ ఉపమానం తట్టిందని, ఇలాటి హారంలో ప్రతి ఒక్క రాయికి దాని ప్రాముఖ్యం దానికి, దాని అందం దానికి ఉన్నదని అని కన్నీ కలిసినప్పుడే ఆ హారానికి అందం వస్తున్నదని, అట్లాగే రాష్ట్రాలు దేశానికి సౌందర్య కల్పన చేస్తున్నాయి అని రాష్ట్రపతి అన్నారు.

"ఇందులో ఏ ఒక్క రాయినిగాని మనం రాయనిగాని మనం అలక్ష్యం చెయ్యకూడదు. ప్రతి ఒక్క రాతిని మనం సంరక్షించు కోవాలి అప్పుడు ఈ హారపు అందచందాలు నిలుస్తాయి. ఆ రాళ్ల సౌందర్యం, కాంతి నిలుస్తుంది. ఇవన్నీ వుంటేనే ఆ హారం ఉంటున్నది. కాంతితో మెరుస్తున్నది అట్లాగే మన దేశంలో ప్రతిఒక్క రాష్ట్రము కాంతితో, తేజస్సుతో సంపన్నంగా వుండాలి. అప్పుడే భారత దేశం తేజస్వంతము, ఓజస్వంతము అవుతుంది. ఇందులో ప్రతి ఒక్కటీ, ప్రతి ఇతర రాష్ట్రానికి ఉపపూరకం కావాలి. ఉదాహరణకి పనికిరాదు."

"దేశ ప్రధానమైన ఐకమత్యాన్ని ప్రజల విభేదాభిప్రాయాలు భంగించకూడదు. అందాకా ఆ తిగాదాలను పోనియ్యరాదు. తిగాదాలు వుండరాదని కాదు. అవి హద్దుల్లో వుండాలి. దేశ క్షేమాన్ని ఆలోచిస్తే, హద్దు కన్పిస్తూనే వుంటుంది. మహాత్మా గాంధీ ఒక్క మాట అంటూ వుండేవారు. మనకు జిగీషా భావం కంటె త్యాగ భావం అధికంగా వుండాలి అని ఆయన అంటూ వుండేవారు. ఇది వ్యక్తులకే కాక సమూహాలకు కూడా వర్తిస్తుంది. ప్రతి వ్యక్తి ఇతరవ్యక్తిని గూర్చి ఆలోచించాలి. అప్పుడు అందర్నీ గూర్చి; అందరూ ఆలోచించ గల్గుతారు. అట్లా ఒక రాష్ట్రంవారు ఇతర రాష్ట్రాల వారినిగురించి ఆలోచించాలి. ఇప్పుడు అంతా అట్లా ఆలోచించడం లేదు. అందువల్ల నే తిగాదాలు వస్తున్నాయి. ఈ తిగాదాలు పోవాలి అంటే అంతా దేశాన్ని గూర్చి ఆలోచించాలి. అప్పుడింతా శుభప్రదమై ఒకగూడిపస్తుంది.

"అదీకాక ప్రపంచంలో ఇప్పుడు మనదేశం ప్రతిష్ఠ చాలా ఉన్నతంగా వుంది. అది అట్లాగే కొనసాగాలంటే దేశం అంతా శాంతంగా వుండాలి. అప్పుడు మనం ప్రపంచశాంతికి ఇప్పటికన్నా గట్టిగా పనిచేయ గలుగుతాము. మనదేశంలో పైపై భేదాలను తీసివేస్తే దేశమంతా ఒక్కటిగానే కన్పిస్తుంది. నేను బీహారువాడిని. అది హిమవత్ పర్వత పాదంవద్ద వుంది. మీరు ఈ చివర సేతువువద్ద వున్నారు. నేను ఇక్కడికి వచ్చాను. ఇదివాకు కొత్తగా ఎంతిమాత్రం కన్పించడం లేదు. మీరు ఉత్తర దేశానికి వచ్చినా అట్లాగే వుంటుంది. కన్పించకుండా ఈ ఏకతా భావం దేశాన్నంతా అలుముకొని వుంది."

"ఈ సందర్భంలో మనం ఇంకో సంగతిని గూడా గుర్తుంచు కోవాలి. ప్రపంచంలోని పెద్ద జేశాలలో మనది రెండో దేశం. అట్లాగే జనాభా విషయంలో గూడా. మన రాజ్యాంగం ఒక్కటే ఒక్క మంత్రిమండలి మనల్ని పాలిస్తున్నది. పైగా మనదేశంలో జరిగిన ఎన్నికలు ఇంకే ఏ దేశంలోను జరగడం లేదు. 18 కోట్లమంది ఓటర్లు ఈఒక్క దేశంలో నే వున్నారు. ఈ యుగం జనతాయుగం. సంఖ్యకు ఉన్న ప్రాముఖ్యం మరి దేనికి లేదు. ఇంత జనభాతో మనదేశం ప్రపంచ వ్యవహారాలలో ఎటువంటి భూమిక నైనా నిర్వహించవచ్చు. ఇప్పుడు నిర్వహిస్తున్నాము గూడా. ఇప్పుడు మనం విడిపోయినా మనుకోండి. ఏం జరుగుతుంది? ఒక్క భారత దేశం బదులు పది భారతదేశాలు తయారైనాయనుకోండి. అన్నీ చిన్నచిన్న రాజ్యాలై పోతాయి. ప్రపంచంలో ఇప్పుడు ఉన్న గౌరవం మనకు అప్పుడుండదు. కలియుగంలో కలిసి వుండటం మన బుద్ధులు చెప్పనే చెప్పారు. ఇప్పుడు 36 కోట్లమందిని కలిసివున్నాము గనుక దేశం స్థితి ఈ విధంగా వుంది. మనం విధిగా వుండవచ్చు. ఏకతను రక్షించుకోవాలి. అందులోనే మన బలం వుంది" అన్నారు.

కూర్గు అటవీశాఖ.

కలప అమ్మకపు నోటీసు

1956 ఆగస్టు 27 వ తేదీ సోమవారం ఉ. 10 గంటలకు హన్‌సూర్ కూర్గు టింబర్ డిపోవద్ద సుమారు 2,00,000 ఘ. అ. టేకు, బిటి, హున్నె, నందివర్గ (వెన్‌టేక్) మద్ది మొదలైన కలప వేలము ద్వారా అమ్మబడును.

అమ్మకపు షరతుల వివరములకు కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు, కూర్గు మెర్ కారాకు వ్రాయండు.

వేలము నోటీసు

ఈ క్రింది 12 మునిసిపల్ బిల్లింగులు 1-10-1956 నుండి 8 సంవత్సరములు అక్రమణకు హక్కు 8-9-1956 ఉ॥ 10 గంటలకు కర్నూలు మునిసిపల్ ఆఫీసునందు వేలము జేయబడునని యిందు మూలముగా తెలియపరచడమైనది. పొడదలచుకున్నవారు ప్రతి పాటుకు రు. 100 డిపాజిట్టు బయానా సొమ్ము క్రింద చెల్లించి నిర్ణీతమైన ఫారములో టెండర్లు పెట్టి వేలములో పాల్గొనవలెను.

పై అమ్మకము గురించిన పూర్వాపరములు, ప్రత్యేక మైనట్టియు, షరతులు 31-8-1956 వరకు ఈదిగువ సంతకదారునుండి దరఖాస్తుచేసి పొందవచ్చును. ఈ దిగువ మునిసిపల్ కెంబర్లు గల బస్సుస్టాండ్‌లోని 6 షాపులు. 1/215, 1/216, 1/217, 1/218, 1/219, 1/220. పోర్టు ఆవరణలో నున్న ఉడిపి హోటల్ దగ్గర నున్న 6 షాపులు.

మునిసిపల్ ఆఫీసు, కర్నూలు, తి. 10-8-56. } ఆర్. లక్ష్మీపతి, కమిషనర్.

ఆంధ్ర స్టేట్ సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ బోర్డు

కేంద్ర సమాజ కల్యాణసంస్థయొక్క ఆర్థిక సహాయము పొందగోరు స్వచ్ఛంద సంస్థలనుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. స్త్రీ సంక్షేమము, చిన్న పిల్లల సంక్షేమము, బాల్య నేరస్థుల సంక్షేమము, శారీరక, మానసిక లోటు పాట్లున్నవారి సంక్షేమము, అంగ విహీనుల, వృద్ధుల సంక్షేమము మొదలగునవి కేంద్రసంస్థ గ్రాంటులకు అర్హమయ్యే కార్యక్రమములు. ఈ కార్యకలాపాలను అమలుజరిపే సంస్థలు పై సంస్థ నుండి గ్రాంటును కోరవచ్చును.

స్వచ్ఛంద సేవాసంస్థలను కేంద్ర సంస్థ నాలుగు తరగతులుగ విభాగించినది. (1) 10 సంవత్సరములకు పూర్వమే స్థాపింపబడినవి. (2) 5 సంవత్సరముల క్రితమే స్థాపింపబడినవి. (3) కొత్తసంస్థలు (4) కేంద్రసంస్థ నిర్ణయించిన కార్యక్రమములను ప్రత్యేకముగ నిర్వహించుటకు స్థాపింపబడిన సంస్థలు.

పై తరగతులలో మొదటి తరహా సంస్థలకు పూర్తి 5 సంవత్సరములకు రూ 50,000 వరకు గ్రాంటు ఈయబడుతుంది. రెండవ తరహా సంస్థలు 5 సంవత్సరములకు మొత్తం రూ 10,000 వరకు గ్రాంటును పొందవచ్చును. మూడవ తరహా సంస్థలు సంవత్సరమునకు రూ 3,000, నాలుగవ తరహా సంస్థలు 5 సంవత్సరములకు రూ 50,000 వరకు సహాయము పొందవచ్చును.

1, 2 తరగతుల గ్రాంటులకు దరఖాస్తు పెట్టదలచిన సంస్థలు 'ఎ' అప్లికేషను ఫారమును కోరవలెను. 3 తరగతి గ్రాంటులకు 'సి' అప్లికేషను ఫారమును, 4 తరగతి గ్రాంటులకు 'బి' అప్లికేషను ఫారమును కోరవలెను.

ఈ దరఖాస్తు ఫారములను, కోరిన వివరములతో పూర్తిగనింపి, ఛైర్మన్, ఆంధ్ర స్టేటు సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ బోర్డు, 5 శాంథామ్ హైరోడ్, మైలాపూర్, మద్రాసు-4 చిరునామాకు 1956 ఆగస్టు 31 వ తేదీలోపున అందునట్లు పంపవలెను. దరఖాస్తును పరిశీలించుటకు వీలుగా అన్ని స్టేటుమెంట్లను అన్ని నివేదికలను దరఖాస్తుతో జతచేయవలెను. సంస్థలు పూర్తి వివరములను పంపనిచో, గ్రాంటు విషయమై కేంద్రసంస్థకు సలహానిచ్చుటలో ఆలస్యము కాగలదని గుర్తించవలెను.

గోవాలో సత్యాగ్రహ ప్రయత్నం

పోలీసుల అటంకం

బాందా (గోవా సరిహద్దు), ఆగస్టు 16: ఈ సంవత్సరం గూడా మళ్ళా గోవా భూభాగంలో సత్యాగ్రహం జరపటానికి ప్రయత్నం జరిగింది. నిన్నటు స్వాతంత్ర్యదినం రోజున సత్యాగ్రహం జరిపిన వీరనారి శ్రీమతి సుభద్రా బాయ్ ఈ రోజున తిరిగి సత్యాగ్రహం చేసే ఉద్దేశ్యంతో పాత్రికేయిద్వ పరిహద్దును దాటి గోవాలో ప్రవేశించటానికి ఉద్యుక్తురాలయ్యారు. కాని పరిహద్దువద్ద గల భారతీయపోలీసులు ఈప్రయత్నాన్ని భగ్నం చేశారు.

బాందా తదితర గ్రామాలనుండి చాలామంది స్త్రీలు, శ్రీమతి సుభద్రా బాయ్‌ని అనుసరిస్తూ గోవా సరిహద్దు దేశగా నడక సాగించారు. కాని పోలీసులు వీరిని నిరోధించారు.

నిరుడు జరిగిన సత్యాగ్రహంలో అసువులు బాసిన ముగురు స్వాతంత్ర్య యోధుల స్మారకార్థం ఒక ప్రదేశంలో పూలదండలను ఉంచటానికి మాత్రం పోలీసులు అనుమతించారు.

(గత సత్యాగ్రహంలో శ్రీమతి సుభద్రాబాయ్ తీవ్రంగా గాయపడ్డారు. అనేకమంది ప్రాణాలను కోల్పోయారు.)

కొబ్బరి చెట్లమీద త్రివర్ణపతాకాలు సరిహద్దు గ్రామాలలో చాలా చోట్ల భారతీ జాతీయపతాకను ఎగురవేసినట్లు గోవానుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. కొందరు కొబ్బరి చెట్లమీద గూడా త్రివర్ణ పతాకలను ప్రతిష్ఠించారని ఈ వార్తలు తెలియజేశాయి.

డాక్టర్ టి. బి. కూనా ప్రకటన

బొంబాయి, ఆగస్టు 15: గత సంవత్సరం గోవా సరిహద్దువద్ద పోర్చుగీసు తుపాకి గుండుకు బలియై చిత్రవధ పాలయిన భారత దేశభక్తుల వర్ధంతి కొనటం వల్ల యీరోజు సంతోషప్రదంకాదని గోవా కార్యాదరణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి. బి. కూనా చెప్పారు.

విరు, చౌపాతీ మైదానంవద్ద ఒక బహిరంగ సభ జరిగింది. ఈ రోజును, సుఖ, సంతాపాలకలయికగా అభివర్ణించారు.

తీ దుకాణాలపై విద్యార్థుల దాడి

400 మంది అరెస్టు

గౌహతి, ఆగస్టు 15: పొండుచేరి టీ దుకాణాలపై దాడి జరిపారనే కారణంగా పోలీసులు దాదాపు నాలుగు వందలమంది విద్యార్థులను నిర్బంధంలో ఉంచారు.

వీరు స్వాతంత్ర్య దినోత్సవాలను చూచేందుకు యిక్కడికి వచ్చారు. టీ ధరపై అంగడి వానికి, వీరికి మధ్య తగాదా బయలు దేరింది. దుకాణదారుని వద్దఉన్న కొన్నిటిని గుంజుకుని వీరు ఆతణ్ణి చితక్కొట్టారు. తరవాతి వీరు మూడు రోజులు దుకాణాలను తగలబెట్టారు.

ఈ సంఘటన జరిగిన పిమ్మట విద్యార్థి జాయకుణ్ణి సబ్ ఇన్స్పెక్టరు అరెస్టుచేశారు. దీంతో వీరంతా యిబన్ని వెంటాడి తుక్కుగా కొట్టారు.

ఈ సమాచారం విని డిప్యూటీ పోలీసు కమిషనరు, పోలీసు బలంతో పొండూరువెళ్ళి సుమారు నాలుగువందల మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

హైదరాబాదులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవాలలో రాష్ట్రంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ చరిత్ర ప్రధాన సంపుటి ప్రచురణ ముఖ్యమైంది. రాష్ట్రప్రభుత్వం దీనిని రూపొందించిన విందులో ఈ గ్రంథాన్ని ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావు ఆవిష్కరించారు.

వీరు యువరాజు, మంత్రులూ, ఉపమంత్రులూ, హైకోర్టు న్యాయమూర్తులూ, తదితరులున్నతాధికారులూ ప్రముఖులూ సుమారు 15 వందలమంది విందుకు వచ్చారు.

విజయవాడలో స్వాతంత్ర్యోత్సవం

విజయవాడ, ఆగస్టు 15: అధికారులు తమ కార్యాలయ భవనాలపైనా, ప్రజలు తమతమ ఇండ్లపైనా జాతీయ పతాకలు ఎగురవేసి, భారతస్వాతంత్ర్య సమర వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. విద్యాసంస్థలవారు, పిల్లలకు మిఠాయిలు పంపిణీ ఈ వేడుకలలో విశేషాలు.

దక్షిణరైల్వే బెజవాడ డివిజన్ ప్రధాన కార్యాలయభవనంపై శ్రీ ఎం. ఎస్. మూర్తి జాతీయపతాకను ఎగురవేస్తూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడంలో రైల్వేఉద్యోగుల భాగ్యశీలిని వివరించారు. అటువంటి పరిస్థితి తీసుకురావడాని వర్తకులకు విజ్ఞప్తిచేశారు.

వాణిజ్యమండలికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైంది: అధ్యక్షుడు-శ్రీ గాదిపెంకటరత్నం, ఉపాధ్యక్షుడు-శ్రీ పి. వీరరాఘవయ్య, కార్యదర్శి-శ్రీ జి. వీరన్న, సహాయ కార్యదర్శి-శ్రీ జి. హనుమధ్యాపనం, కోశాధికారి-శ్రీ ఎస్. వెంకన్న. శ్రీ వెంకటరత్నం వందన సమర్పణ చేశారు.

దేశాభివృద్ధికోసం సైన్యాల కృషి

మాజీ సైనికులకు తిరిగి ఉద్యోగావకాశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: రక్షణవ్యవస్థ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి నిన్న సాయంత్రం ఆకాశవాణి సాయుధ సైన్యాల కార్యక్రమంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం సాధించిన విజయాలన్నీ, యావద్భారత జాతి శక్తియత్నాల వల్ల, కృషి వల్ల సాధించినవే అయినప్పటికీ, సాయుధ సైన్యాలు దేశానికి అండదండగా నిలబడి శాంతిభద్రతా భావాన్ని కల్పించి ఉండక పోయినట్లయితే, శేషం అణుమాత్రమైనా అభివృద్ధిని సాధించి ఉండలేక పోయేదేనని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఈ నడుమ స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భాన త్రివిధ సైనిక శాఖలలోని సహచరులకు నా శుభాకాంక్షలు అభినందనలు అందజేయ గోరుతున్నాను. గడచిన కొలది ఏళ్ళలో వివిధ రంగాలలో మనం సాధించిన అభ్యుదయ పరంపర చూచి మీరూ నేను నిజంగా గర్వించవచ్చును. విశేషించి వైజ్ఞానిక సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో మన దేశం అపారమైన అభివృద్ధిని సాధించింది. మన వైజ్ఞానికుల అణుశక్తి ఉత్పాదన కృషి కొలది రోజులకిందట ఏ విధంగా సఫలీకృతమైందీ మీరుచదివే ఉంటారు. ఈ ఉత్పత్తి అభివృద్ధి అయినకొద్దీ పారిశ్రామికరంగాను యితర విధంగాను మన కెన్నో మేళ్ళు సమకూరుతాయి. ఈ ఉద్యోగాల తర్వాతి మీకు పునర్దరణ సౌకర్యాలు కల్పించడం ఎలాగు అన్నది చాలా ముఖ్యమైన సమస్య. మీరు పిన్న వయస్సులోనే పింఛన్లు తీసికొంటారు. పెద్దలు సాధారణ పిన్న వారు సైన్యంలోకి ప్రవేశిస్తూ ఉంటారు. ఇది సైన్యానికి మంచిదే కావచ్చును. కాని ఉద్యోగాలు విరమించే వారి భవిష్యత్తు మాత్రం అగమ్యగోచరం. మూడేళ్ళ కిందట ప్రవేశపెట్టిన కొత్త పింఛను నిబంధనలు కొంతలాభకరమైనవిగానే ఉన్నా వాటివల్ల చిక్కులు పూర్తిగా తీరిపోవు. రక్షణ శాఖ వారు మాజీ సైనికుల పునరుద్ధరణకు అనేక పథకాలను రూపొందించారు. రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానులు ఈ పథక నిర్వహణలో తోడ్పడుతున్నందుకు కృతజ్ఞత."

"పోలీసు, గస్తీకాపలా, ఎక్సైజు, సుంకాలు, మొదలైన శాఖలలోని ఉద్యోగాలకు అభ్యర్థులను ఎన్నికచేసేటప్పుడు మాజీ సైనికులకు ప్రాముఖ్యం ఇస్తారు. రక్షణ దళాలలోనికి పూర్తిగా మాజీ సైనికులలో నుంచే అభ్యర్థులను ఎన్నిక చేస్తారు. దీనికితోడు జాతీయ విద్యార్థి సైనిక దళంలోనూ, లాక్ సమాయక్ సేనలలోనూ మాజీ సైనికులకు తిరిగి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. మాజీ సైనికులకు సహకార పద్ధతిపై వ్యవసాయం సాగించుకోడానికి భూమి సదుపాయాలు కల్పిస్తున్నారు. వృత్తి సాంకేతిక విద్యలలో శిక్షణ నిమిత్తం ఉచిత వేతనాలు ఇస్తున్నారు.

ఇలాంటి రకరకాల కార్యక్రమాల ఫలితంగా గడచిన అయిదు, ఆరేళ్లలో 90000 మంది మాజీ సైనికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించారు."

"ఇక ఆఫీసర్లు విషయంలో అర్హతలు రిక్రూట్ మొదలైన వివరాలు సేకరించడానికి ఒక ప్రత్యేక సంఘం ఏర్పాటు చేశారు. ఈ సంఘం ప్రణాళికా సంఘంలోను, యజమానులు, అధికారులలోను సంప్రతింపులు జరిపి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తుంది. గడచిన 8 నెలల్లో 75 మంది ఆఫీసర్లకు యీ విధంగా ఉద్యోగాలు ఇప్పించడం జరిగింది.

భూసైనిక శాఖలో గడచిన 10 ఎళ్లుగా తాత్కాలిక పద్ధతిని పని చేస్తున్న 2000 మంది ఉద్యోగులు రికార్డులను పరీక్షించి వీలైనంత మందికి శాశ్వత కమిషన్లు యివ్వవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

గడచిన కొలది సంవత్సరాలుగా మీలో అనేకమంది కుటుంబాలకు వసతి లేక నానా అవస్థలు పడుతున్నారు. పచ్చే అయిదేళ్లలో గృహాలు వసతులు నిమిత్తం 40 కోట్లు వెచ్చించాలని సంకల్పించాము. అంతేకాక ఏడాదికి 2 కోట్ల రూ. ఖర్చుతో మరికొన్ని అదనపు సౌకర్యాలను కొంత కాలంగా కల్పిస్తున్నాము. ఇటీవల రక్షణ దళాలవారికి పూర్వం కంటే యెంతో లాభకరమైన పింఛను సౌకర్యాలు కల్పించారు."

"మన భావి ఐశ్వర్య సౌభాగ్యాలు పంచవర్ష ప్రణాళికలపైన ఆధారపడి ఉన్నాయి. ప్రణాళికల నిర్వహణలో అనేక కష్టనిష్ఠురాలు అనుభవించవలసి ఉంటుంది. ప్రజలతో పాటు సాయుధ సైన్యాలు కూడా వాటిలోపాటు పంచుకోవాలి. స్వాతంత్ర్య ప్రజాస్వామ్యాలకు సంరక్షకరమైన సాయుధ సైన్యాలు యీ కష్టాలను ఈ నష్టాలను స్థైర్యంతో వహించగలదని విశ్వసిస్తున్నాము."

"ఇక క్రమశిక్షణను గూర్చి రెండు ముక్కలు చెప్పగోరుతున్నాను. పరాయి పరిపాలనలో యీ పదానికి ఉన్న అర్థం వేరు. దానికి ఇప్పుడు ఉన్న అర్థం వేరు. పూర్వం క్రమశిక్షణకు భయలాభాలు ప్రాతిపదికలైతే, యీనాడు స్వాతంత్ర్యం ప్రాతిపదిక. ఈనాడు క్రమశిక్షణ మీరు స్వచ్ఛందంగా ఎంచుకోవాలై పాటించాలి. పిచ్చే శీయతి అంటే దాస్యం అని అర్థం కాదు. క్రమశిక్షణ అంటే, నైతిక మానసిక శిక్షణ అని అర్థం. గురువుపట్ల శిష్యుడు ఏ విధంగా ప్రవర్తిస్తాడో, సైనికుడు కూడా తన ఉద్యోగిపట్ల అదేవిధంగా ప్రవర్తించాలి. అంటే ఉభయులూ అన్యోన్యాన్నా ప్రేమతోనూ, గౌరవంతోను వ్యవహరించుకోవాలి. మీరు ఆదర్శప్రాయమైన ఒక ప్రజాస్వామ్య రాజ్యం తాలూకు సాయుధ సైన్యాలలో సభ్యులు, అందువల్ల మనం అంతా ఒక కుటుంబంలాగా కలిసిమెలిసి ఉండాలి. ఈ చారిత్రాత్మకమైన ఉత్సవ సందర్భంలో మన్నాత్రికోత్సాహ పూర్వకంగా, శక్తియుక్తులతోను సేవించడానికి మనం అంతా తిరిగి దీక్ష స్వీకారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 19

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6-55 ప్రసార విశేషాలు 7 తెలుగు వా. 7-15 గీతి మంజరి (రి) 7-30 టి. ఆర్. మహాలింగం-వేణువు 8 ఆంగ్ల వా. 8-15 ఎన్. ఆర్. వాద్య బృందం 8 30 భారతీయ స్వతి ధాయలు-లలిత విస్తార్ (రూపకం) మద్రాసు నుండి రిలే.

మ॥ 1 మద్రాస్ వలె 1-30 (రి) 1-40 హిందీ వా. 1.50 తెలుగు వా. 2 సుగమ సంగీత్ 2.15 ఆట విడుపు (మద్రాస్) 8 సంతానం (తమిళ సంక్షిప్త శబ్ద చిత్రము)

సా॥ 5-30 సుగమ సంగీత రామన్ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6.15 గ్రామ కార్యక్రమం-పీర్ గాధ-రాణి సంయుక్త (బుర్రకథ) జి. వెంకటశివయ్య, బృందం 7 తెలుగు వా. 7.15 విధిగాధ (2 వ భా) 7-30 గీతావళి ఎ. శ్రీనివాస్ 7.45 ఉభయ కుశలోపరి 8 సుగంధరామన్ 8.45 ఫిలిం గీతాలు (రి) 9 ఆంగ్ల వా. 9.15 గీతావళి వి. శ్రీనివాసన్ 9-30 రసమయ-సారస్వతియు, చరిత్ర (ప్రసంగం) హైదరాబాదునుండి రిలే 9-45 కల్పలతి (రి) 10 ప్రసార సమాప్తి.

మద్రాసు - (ఎ)

ఉ॥ 6.50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యపమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 ఉదయగానం (రి) 8-15 సీతాలక్ష్మీనరసింహన్.

మ॥ 1 ఎస్. ఆర్. వాద్యగోష్ఠి 1.30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 తమిళ వా. 2-10 సుగమ సంగీత్ 2-30 తిరుచి వలె 8 సంతానం (తమిళ నుంచి శబ్దచిత్రం).

సా॥ రి పాశ్చాత్య సంగీతం (రి) 5-30 ఎ. పద్మనాభన్ 5-5 ప్రాంతీయ వా. 6-15 తమిళ సాటిక 6-30 మీనా జి. కృష్ణన్-వీణ 7.15 తమిళ వా. 7.30 సంధ్యాగానం (రి) 7-45 పల్లడం వి. ఎస్. రాజన్ వేణువు (తిరుచి) 8-30 మణి కృష్ణమూర్తి-వయొలిన్ 9- ఎస్. రామస్వామి 9.45 పాశ్చాత్య సంగీతం (రి) 10- 30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 నాదస్వరం (రి) 7-30 పొపామలర్ (త) 8 ఆంగ్ల వా 8-15 మలయాళ రూపకం 8.30 భాద్ర సారస్వతీధాయలు లలిత విస్తార (రూపకం) 8.45 కన్నడ సాటిక.

మ॥ ఎ. బి. ఆర్. వాద్య బృందం 1-30 ఆంగ్ల వా 1.40 (రి) 1-50 తెలుగు వా 2 వేణువు 2-45 ఆటవిడుపు 3 సంతానం (తమిళ శబ్ద చిత్రం)

సా॥ రి పాశ్చాత్య సంగీతం (రి) 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6.5 ప్రాంతీయ వా 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 గ్రామ॥ కార్యక్రమం 7-30 తిరాల్ పెట్టై (త) 7-45 ఎ వలె 9 ఆంగ్ల వా 9-15 బహుజాత్య సమితి కార్యక్రమం 9-30 రసమయ (హైదరాబాద్) 9-15 శ్రోతలు కోరినపాటలు 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తెలుగు వా. 7-15 కర్ణాటక సంగీత పాఠం 7.30 షేక్ సుబహాబాబ్ గీతావళి 7.45 కన్నడ వా. 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 సుప్రభాత్ వలె 8-55 హిందీ పాఠం 9 ఆకాశ్ బజ్రీ 9-45 బాల విశోదం 10-30 ఎస్.ఎల్.ఎస్. శాస్త్రి వయొలిన్ 11 ఎ. ఎం. గాడ్‌బోలే-వేణువు 11-15 భజన్ గీత్ 11-30 ఇంద్ర ధనుస్సు-వినోద కార్యక్రమం కళా హృదయం శాస్త్రీయ, సౌందరనందమం కావ్యపఠనం.

మ॥ 12.30 ఫిలింగీత్ (రి) 12-50 మరాఠీ వా. 1

ఆహారధాన్యాల ధరల నిరోధం

డా॥పంజాబ్‌రావు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: భారత దేశంలో ధాన్యం ధరల పెరుగుదలను అరికట్టడానికి గాను బియ్యం, తదితర ఆహార పదార్థాల ఎగుమతిపై నిషేధం విధించారు. దేశంలోని బియ్యపు నిలువలను ప్రభుత్వం కొనడం నిలిపివేసింది. ధాన్యం నిలువలపై బ్యాంకులు యిచ్చే అప్పులు పరిమితం చేశారు. "ఆహార కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ కెయిన్ నిన్న రాజ్యసభలో ధాన్యం ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరిస్తూ పేర్కొన్నారు. ముఖ్య కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వ నిలవలనుంచి గోధుమను యథేచ్ఛగా ఇస్తున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వాలు కొలకొల్పిన వాక్ దుకాణాల ద్వారా బియ్యం గోధుమ సరఫరా చేస్తున్నారనీ మరా అయన చెప్పారు.

ధరల పెరుగుదలకు కారణాలను వివరిస్తూ శ్రీ కెయిన్ యిలా అన్నారు: 1955 నవంబరు చివరి అర్ధభాగంలో ఆహార ధాన్యాల ధరలు పెరగడం ప్రారంభించి చివరలో ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సంవత్సరం క్రిందటి సంవత్సరం కంటె 10 లక్షల టన్నుల బియ్యం అదనంగా పండినా, 1956 జనవరిలో కొత్త పంట వచ్చినతి త్వరితగతి మీద పశ్చిమ దేశంలో ధరలు ఎక్కువగానే ఉన్నాయి. ఇందుకు కారణం పంట తక్కువ పోవడం ఒక కారణం. ఇంతేగాక వ్యాపారస్థులు, రైతులు నిలవలను కూడ పెట్టడం, లోటు ఆర్థిక విభజనం వల్ల ప్రత్యేకించి నూనెలు కల్పించడం, తూర్పు పాకిస్థాన్‌లో పరిపంట దెబ్బ తినడంవల్ల పరిస్థితులు రాష్ట్రాలైన అస్సాం, పశ్చిమ బెంగాలు, త్రిపురాలలో పరిస్థితి ఏర్పడడం కొన్ని కారణాలు."

"బొంబాయి, కలకత్తాలలో కేంద్రప్రభుత్వ నిలవలనుంచి మణుగు 14 రూపాయలకు విక్రయించడానికి, ఢిల్లీ, హైదరాబాదు, మద్రాసు, బెంగుళూరు, విశాఖపట్నం, పాట్నా, గయాలలోని వ్యాపారులకు పై ధరకు గోధుమను, బియ్యం చేరుగా సరఫరా చేయడానికి ఏర్పాటు చేశారు. చిల్లర వర్తకులద్వారా గోధుమను మణుగు 14.8 రూపాయలకు ఎక్కువ కాకుండా అమ్మడం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు గోధుమను సరఫరా చేశారు. కేంద్రప్రభుత్వం మణుగు 16 రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వాలకు అమ్ముకొంది. కేంద్రప్రభుత్వంవద్ద గోధుమను, బియ్యం నిల్వలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వేళ ధరపరలకు మరి దల అదుపులో ఉంచడానికి సేకరించడానికి యారుకు పెట్టేశారు. అవసరం ఉండదు కొత్త పంటకు కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం, వ్యాపారులకు బియ్యాన్ని మంజూరు చేస్తుంది. అందజేయడానికి విధ్యుక్తమైన ప్రభుత్వం సంకల్పించింది. గోధుమను కూడ మణుగు 14.8.0 కు అమ్మడానికి కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకొన్నది."



కర్నూలు హిందీప్రచారక సంఘం ఇటీవల సమావేశమైనప్పుడు హిందీపరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు యోగ్యతాపత్రాలు నిచ్చారు.

గుంటూరు పట్టాభిపురం మహిళా సమాజం ఇటీవల జరిపిన శాస్త్రీయ సంగీత (క్లాసిక్స్) పోటీలలో ప్రథమ బహుమతి పొందిన శ్రీమతి వింజమూరి పద్మకుమారి.



ఉల్లి, బంగాళాదుంపలపై అమ్మకంపన్ను రద్దు చేయమని ఆంధ్రప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళినవారు.

కుమారి ఆర్. యశోలత విశాఖపట్టణంలో భరతనాట్యం చేయగా పోస్టల్ పటుడు, శ్రీ కె. శివరావు రజితపాత్రను బహూకరించారు. కుమారి యశోలత, ఇంటర్మీడియట్ విద్యార్థి.

డా. కొలదల వెంకటకృష్ణమూర్తి (గుంటూరు): భారతి వైద్యమండలి తిరపున యూరప్‌లో పర్యటించనున్న వైద్యబృందంలో సభ్యులు.

శాశ్వతంగా వరద నిరోధానికి చర్యలు

త్వరలో సమావేశం జరిపి నిర్ణయిస్తారని మంత్రి హామీ

కర్నూలు, ఆగస్టు 16: శాసనసభ ప్రస్తుత సమావేశం ముగిసే సందర్భంలో, రాష్ట్రంలో వరదలను శాశ్వతంగా నిరోధించడానికి తీసుకోదగిన చర్యలను పరిశీలించే నిమిత్తం ఒక సమావేశం జరుపనున్నామని, రెవిన్యూమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, యిరాళ శాసనసభలో ప్రకటించారు.

ఆ సమావేశానికి హాజరై, వరదల నివారణకు ప్రభుత్వం సమగ్రమైన పథకాన్ని తయారు చేయడంలో తోడ్పడాలని, శ్రీ చంద్రమౌళి, సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శాసన సభ సభ్యులను, తదితర అధికార ప్రముఖులను, అధికారులను, ఆ సమావేశానికి ఆహ్వానించదలచామనికూడా ఆయన సూచించారు. వరదల నిరోధానికి ప్రభుత్వం, ఖచ్చితమైన కొన్ని పథకాలను, ప్రాజెక్టులను ప్రారంభించాలని చాలామంది సభ్యులు కోరగా, ఖుడమేటి రిజర్వాయరు నిర్మాణం, మళ్ళింపు పథకంపై వివాదం చెలరేగుతున్న విషయం మాకు తెలుసు. ప్రభుత్వం మొండి పట్టుదల చూపడం లేదు. అలాంటి సమస్యలను రాజకీయ సమస్యలుగానూ, ప్రజా క్షేమానికి సంబంధించిన సమస్యలుగానే ప్రభుత్వం పరిగణిస్తున్నది. నిజానికి, వరద బాధిత ప్రజలకు సహాయపడటంలో, గౌరవ సభ్యులకన్నా యిసుమిక్కిలిగా ప్రభుత్వం ఆదురాగా ఉన్నది" అని చంద్రమౌళి సమాధాన మిచ్చారు.

వివిధ ప్రాంతాలలో వరద బాధితుల సహాయార్థం తీసుకొన్న చర్యలను వివరిస్తూ, శ్రీకాకుళం విశాఖ జిల్లాలలో, గండ్లుపడిన పంటకాల్వల, చెరువుల మరమ్మత్తులకు ప్రభుత్వం పూనుకొన్నదనికూడా ఆయన చెప్పారు.

ఇవాళ ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభలో, వరదల పరిస్థితి గురించి ఆగస్టు 9 న శ్రీ చంద్రమౌళి ప్రకటనపై 180 నిమిషాలసేపు చర్చ జరిగింది. 28 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

ఈ సమస్యపై సభ్యులు రాగద్వేష రహితంగా నిష్పాక్షికంగా మాట్లాడి సందేశం, రెవిన్యూ మంత్రి వారిని అభినందించారు.

ఈ చర్చలో, ఖుడమేటి వరదల మళ్ళింపు, రిజర్వాయరు నిర్మాణంపై ప్రభుత్వ వైఖరి నీతి విమర్శకు గురి అయింది. వరదనివారణ పథకంగా ప్రభుత్వం ఖుడమేటి రిజర్వాయరు నిర్మాణాన్ని మంజూరు చేసినా, ఆ పథకాన్ని అమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం విముఖంగా ఉండడం శోచనీయమని పలువురు అన్నారు.

వరదలను శాశ్వతంగా నిరోధించే పథకాన్ని తయారు చేయడానికి ప్రత్యేకం పి. డబ్ల్యు. డి. డివిజన్‌ను యేర్పాటు చేయాలని కొందరుసభ్యులు సూచించారు. వరద నివారణకు ఒక సమగ్రమైన పథకం అవసరమని చర్చలో పాల్గొన్న సభ్యులందరూ అంగీకరించారు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో తెక్కాలి ఖుణాలు, తదితర కౌలుతుల ఖుణాలు వసూలు పాయిదా వేసి, ఆ ప్రాంతాల రైతులకు విరివిగా అప్పులు యివ్వాలని సభ్యులు సూచించారు.

ఈ సూచన లన్నింటికి రెవిన్యూ మంత్రి యిచ్చిన సమాధానంలో వరదల వల్ల కలిగిన నష్టాన్ని గురించి ప్రభుత్వం చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నదని చెప్పారు. నష్టానికి సంబంధించి అధికార అంచనాలపై సభ్యుల విమర్శకు జవాబుగా, అధికార అంచనాలైనా, అనధికార అంచనాలైనా, అని చాలా మటుకు ఊహాసంబంధమైన అంచనాలే పరిణామ అంచనాలు తేలడానికి ఇంకా కొంతి వ్యవధి పడుతుంది. కాబట్టి అధికార అంచనాలను పరిశీలించే టప్పుడు ఈ విషయాన్ని సభ్యులు మనస్సులో పెట్టుకోవాలి అని శ్రీ చంద్రమౌళి అన్నారు.

రెవిన్యూ మంత్రి వరద ప్రాంతాలకు వెళ్ళి నేలేదు అని కొందరు చేసిన విమర్శలకు, తాను అస్వస్థతతో ఉండడం వల్ల వెళ్లలేక పోయానని యీ శాసనసభ సమావేశం ముగిసే లోపుగా వెళ్లివస్తానని ఆయన జవాబిచ్చారు.

వరదబాధితులకు అన్ని విధాలా సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. అని హామీ యిస్తూ, శ్రీ చంద్రమౌళి యీ వివరాలు తెలియజేశారు:

శ్రీకాకుళం జిల్లాలో 17 వంటకాల్వల 387 చెరువులు గండ్లు పడాయని తేలింది. వీటి మరమ్మత్తుకు రు 2 లక్షలు కావాలని అంచనా. వెంటనే 120 పేలు మంజూరు చేశాం. విశాఖ జిల్లాలో కూడా గండ్లు పడిన వంటకాల్వల చెరువుల మరమ్మత్తులకు 40 పేలు కావాలని కోరగా, వెంటనే మంజూరు చేశారు. కడపజిల్లానుండి కూడా నీటి వనరులకు సంబంధించిన పథకం వివరాలు అందిగానే, అవి పరిశీలించి వెంటనే మంజూరు చేస్తాం. చిన్న జలాధారమరమ్మత్తు కావలసిన డబ్బు ప్రభుత్వం తప్పకుండా మంజూరు చేస్తుంది" అని హామీ యిచ్చారు. ఖుణాల వసూలు నుంచి మినహాయించాలని రంగా గారి సూచనలు వివరించారు. "ప్రతి పంచంలో నోరులేని తెలుగు వ్యక్తి ఎవరూ ఉండరు. శ్రీ రంగాగారిలో లోపాలు అప్రధానాలు. ఆంధ్రదేశ దౌర్భాగ్యమేమో కానీ విశాలమనుచేతనైతే నేమి తెగు వ్యక్తులు తక్కువ పదవులకు రారు. ఉన్నవ లక్ష్మీనారాయణగారు ఒక్కప్పుడు రాష్ట్ర శాసనసభా సభ్యులుగా ఎన్నిక కాలేకపోయారంటే ఆంధ్రదేశ దౌర్భాగ్యం ఏమనాలి! ఆ సేవకశక్తులు విజృంభించి రంగాగారిని ప్రతిఘటించి వారి నాయకత్వాన్ని బహిష్కరించారు. అందువల్ల కలిగిన నష్టం ఆంధ్రదేశానికే. రంగాగారికే కాదు. అసాధారణ కారణంగా ఆంధ్రదేశం ఇప్పుడు తిల కౌలు లేనిదిగా తియ్యగా రైతులు లేనిదిగా ఆంధ్రులు ఒరిస్సాలోను తమిళనాడులోను మిగిలిపోయారు."

"కరకరకాల ఉత్పత్తిదారుల సమస్యలకు సర్వతోముఖాభివృద్ధి చేసిన వ్యక్తి రంగా గారు. శ్రీరామ ప్రభావం వల్ల ఆంజనేయస్వామివారికి ధీశక్తి అబ్బినట్లు రంగాగారి ప్రతిభాశక్తి వల్లనే ఈనాడు రైతులోకంలో యింతటి చైతన్యం కలగడం జరిగింది. రంగాగారిలో ఎలాటి లోపం చూపించలేక శత్రుపక్షంవారు కొన్ని అభాండములు సృష్టించదలచుకొని సంస్థలు పెట్టాలుంటారని ఆక్షేపిస్తారు. ఇన్ని సంస్థల నిర్మాణానికి రంగాగారు పూనుకొనకపోతే ఆంధ్ర కర్షకలోకంలో యింతటి చైతన్యం కలగదు వేద స్పష్టం"

"గత ఎన్నికలలో రంగాగారి పక్షకారమే కాంగ్రెసుకు లభించకపోతే కాంగ్రెసు కంతటి ఘనవిజయం కమ్యూనిస్టుల కంతటి ఘోరాపజయం కలిగేది కాదు. శ్రీ నెహ్రూ కిరీటంలో కలికతురాయి తొడిగింది. ఆంధ్రధరణులే. కులమతి భేదాలు ప్రాంతీయ వైషమ్యాలు లేక ఒక్క జాతిమీద నడుపుకలిపినాడే ఆంధ్ర జాతి అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రజాతి అభివృద్ధి చెందాలంటే రంగాగారి నాయకత్వం అనివార్యం" అని అన్నారు.

శ్రీ కొత్తి రఘురామయ్య ప్రసంగిస్తూ రంగాగారి చిత్రపటావిష్కరణ మహోత్సవంలో పాల్గొనే సదవకాశం కలిగించినందులకు తాను గర్విస్తున్నామనీ, కొన్నికొన్ని విషయాలలో భారతదేశ అగ్రనాయకులలో రంగాగారొకరిని తాము ఎల్లప్పుడు భావిస్తుంటామని ఆంధ్రదేశ దౌర్భాగ్యం ఒకరిని పెళ్లి పోనివ్వకపోవటం తాము పెళ్లిపోలేక పోవటం అని అన్నారు. రంగాగారి నుంచి తిమ్మోటి యువకులు నేర్చుకోవలసిన విషయాలెన్నో వున్నాయనీ అందులో మొదటిది నిరాడంబర జీవితం రెండవది కలిసి మెలిసి సందర్శించటం అని వివరించారు. రాజకీయ నాయకులు ఎవరిద్వారా తాము పైకి వచ్చారో వారినే తన్ని వేయడం పరిపాటే అని కొనియాడారు. అట్లాకాక నిరంతరం రైతులతో కలిసి పోతారని చెప్పారు.

శ్రీ కల్లూరి వీరయ్య సందేశాలర్పించారు.

వెలగపల్లి పంచాయతీ చెల్లదు

జిల్లా మునసబు తీర్పు

భీమవరం, ఆగస్టు 11: తాడేపల్లి గూడెం తాలూకా వెలగపల్లి పంచాయతీ ఏర్పాటు, తన్ను విధింపు మూడాచెల్లదేరదని జిల్లా మునసబు శ్రీ పి. హెచ్. రంగనాయకులు నిన్న తీర్పు యిచ్చారు. ఆ గ్రామానికి చెందిన శ్రీ మేడవరపు సుబ్బారావు దాఖలుచేసిన దావాపై తీర్పు యివ్వడం జరిగింది.

వివరాలు

1949 లో గ్రామానికి పంచాయతీని ఏర్పాటుచేశారు. అయితే యీ పంచాయతీ జనాభా 500 లేదని, అప్పటి శ్రీ జాపల్లి వెంకట్రామయ్య విధించిన అర్థ సంవత్సరపు ఇంటిపన్ను చెల్లదనీ శ్రీ సుబ్బారావు వాదన. ఈ పన్ను చెలింపనందున 1955 జనవరి 27 న తిమ్మోడ గడియారాన్ని వేలం చేయ ప్రయత్నిస్తే తాను నిరసన తెలియజేస్తూ అప్పటికి బాకీ వున్న రు 107-4-0 చెల్లించామనీ, కనుక ఆ మొత్తంతోపాటు రు 100 పరిహారం కూడా యివ్వాలని శ్రీ సుబ్బారావు వాదించారు.

పంచాయతీ అధ్యక్షుడు యీ పంచాయతీ ఏర్పాటు సక్రమమేనని, పన్ను చెల్లించనందున తీవ్రచర్యలు తీసుకున్నామని వాదించారు.

ఇంటి పన్నాల్యం, అది వున్న వీధి, ముదలైనవన్నీ దృష్టిలో వుంచుకొని, పాత్రాలు పరిశీలించిన తరువాతి ఆ గ్రామం జనాభా 295 మాత్రమే వుండటంచేత పంచాయతీ ఏర్పాటు చెలదని, 1955 ఆంధ్ర సవరణ చట్టం, అంతకుముందే మద్రాసు స్థానిక సంస్థల చట్టం ప్రకారం ఏర్పాటయిన దానికి అన్వయించదని కనుక యీ పన్ను విధింపు కూడా అక్రమమని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. రు 107-4-0 తిరిగి యివ్వాలని ఆదేశించారు. పరిహారం యివ్వక్కర్లేదని, ఎవరి ఖర్చులు వారే భరించుకోవాలనీ కోరారు.

శ్రీ పి. వి. శేర్మ వాది తరఫున, శ్రీ జె. అచ్యుతరామయ్య పంచాయతీ బోర్డు తరఫున వాదించారు.

శ్రీ గఫార్ ఖాన్ విచారణ వాయిదా

లాహోర్, ఆగస్టు 15: పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పీర్ అహమ్మద్ శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పై ప్రభుత్వం మోపిన అభియోగ విచారణను సెప్టెంబరు 3 వ తేదీ వరకూ వాయిదా వేశారు.

శ్రీ గఫార్ ఖాన్ అనారోగ్యం వల్ల కోర్టుకు హాజరవలేక పోయారు.

అమ్మకంపన్ను చట్టసవరణ

కాంగ్రెసుపక్ష యోచన

కర్నూలు, ఆగస్టు 16: ప్రస్తుతం అమలులో ఉన్న అమ్మకంపన్ను చట్టాన్ని సవరించడానికి శాసనసభలో కాంగ్రెస్ పక్షం ఆమోదించింది. అధికారాలను గురించిమాత్రం 16 వ తేదీన చర్చిస్తారు.

మెకామీద విధించే అమ్మకపు పన్ను 6 పైసలనుండి 12 పైసలకు పెంచాలనీ, ఉల్లిపాయలమీదా బంగాళాదుంపలమీదా పన్ను తొలగించడ సవరణలేదనీ, ఎండుచేపల మీద పన్ను విధించ వక్కరలేదనీ సభ్యులు తీర్మానించారు.

నాటుసారాయిమీద పన్ను విధించ సవరణలేదని కొంతమంది సభ్యులు. పట్టుబట్టినప్పటికీ అధికసంఖ్యాకులు ఆమోదించలేదు.

సమావేశానంతరం శ్రీ గోపాలరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అమ్మకంపన్ను విచారణాసంఘం చేసిన సిఫారసులలో మరికొన్నిటి ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి అనుమతి లభించిందని తెల్పారు. బిల్లు ఒకటి రెండు రోజులలో ప్రకటితమవుతుంది. 16 వ తేదీన జరిగే సమావేశంలో సభ్యులు కొలందారీ చట్టాల సంస్కరణ బిల్లునికూడా చర్చించవచ్చునని తెలుస్తోంది.

కొట్టాలపల్లి గ్రామీణ బ్యాంకు

అనంతపురం, ఆగస్టు 18: కొట్టాలపల్లిలో గ్రామీణ బ్యాంకును మంత్రి శ్రీ ఓబులరెడ్డి నిన్న ప్రారంభించారు. శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

బ్యాంకును అభివృద్ధి చేసుకుని దాని ప్రయోజనాలు పాడుకోవాలని ప్రభుత్వ సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు కోరారు. దీనికప్పుడే రు 62650 కాలాధనం, రు 15400 డిపాజిట్లు అభించాయని శ్రీ డి. అశ్వత్థప్ప తెలిపారు.

కర్నూలు, ఆగస్టు 16: గవర్నరు శ్రీమతి కమలమ్మ త్రివేది, యిరాళ కాలలో ఆదోని వెళ్లారు. అక్కడ నుంచి బొంబాయి వెడతారు.

రైతులలో చైతన్యం కలిగించిన వ్యక్తి

శ్రీ రంగాకు జోహార్లు: గుంటూరులో చిత్రపటావిష్కరణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 15: శ్రీ యన్. జి. రంగా చిత్రపటాన్ని గుంటూరు మార్కెటింగు సంఘ కార్యాలయంలో వ్యవసాయ మంత్రి శ్రీ కందుల ఓబుల్ రెడ్డి ఆవిష్కరించారు. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు అధ్యక్షత వహించారు.

శ్రీ కల్లూరి వీరయ్య స్వాగతం చెప్పి ఉన్నవ లక్ష్మీనారాయణ గారిని అధ్యక్షత వహించవలసిందిగా కోరి శ్రీ ఓబుల్ రెడ్డి, రఘురామయ్యగారకు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అందులో శ్రీ రంగా ప్రతిభను ప్రశంసిస్తూ నిద్రాణమైవున్న గ్రామీణ ప్రజల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి అనీ, యువ పురుషులకోసకు చెందిన వారనీ ఆంధ్ర రైతులోకంలో సేకాక భారతీయ కర్షకులలో యింతటి చైతన్యం కలగటానికి ప్రధాన కారకులు రంగాగారేనని పేర్కొన్నారు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసి రైతులలోకానికి గొప్పసేవ చేసిన మహావ్యక్తి అనీ ప్రశంసించారు.

తరువాత లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ తాముకూడా రైతేనని పొలం దున్నటం తమకు అనుభవమేనని ఆ అనుభవం వల్లనే తాము 'మూలపల్లి' గ్రంథాన్ని రచించలేనామని వివరించి రంగాగారి కుటుంబాన్ని వారి అత్తగారి కుటుంబాన్ని తాము చిరకాలంగా ఎరుగుదుమనీ వారు తమకు అత్యంతప్రియులనీ, ఆదర్శప్రాయమైన యువకులనీ ప్రశంసించారు.

అనంతరం చిత్రపటం ఆవిష్కరిస్తూ శ్రీ ఓబులరెడ్డి, ఉన్నవ లక్ష్మీనారాయణగారు తమకు గురువులని, జైలులో పంతులుగారు భారతి భాగవతి రామాయణాది గ్రంథాలలోని విశేషాలు బోధించి తమజోంట్లకు భారతి విజ్ఞానాన్ని కల్పించిన మహామహులనీ ప్రశంసించి రంగాగారి గుణగణాలు వివరించారు. "ప్రపంచంలో నోరులేని తెలుగు వ్యక్తి ఎవరూ ఉండరు. శ్రీ రంగాగారిలో లోపాలు అప్రధానాలు. ఆంధ్రదేశ దౌర్భాగ్యమేమో కానీ విశాలమనుచేతనైతే నేమి తెగు వ్యక్తులు తక్కువ పదవులకు రారు. ఉన్నవ లక్ష్మీనారాయణగారు ఒక్కప్పుడు రాష్ట్ర శాసనసభా సభ్యులుగా ఎన్నిక కాలేకపోయారంటే ఆంధ్రదేశ దౌర్భాగ్యం ఏమనాలి! ఆ సేవకశక్తులు విజృంభించి రంగాగారిని ప్రతిఘటించి వారి నాయకత్వాన్ని బహిష్కరించారు. అందువల్ల కలిగిన నష్టం ఆంధ్రదేశానికే. రంగాగారికే కాదు. అసాధారణ కారణంగా ఆంధ్రదేశం ఇప్పుడు తిల కౌలు లేనిదిగా తియ్యగా రైతులు లేనిదిగా ఆంధ్రులు ఒరిస్సాలోను తమిళనాడులోను మిగిలిపోయారు."

"కరకరకాల ఉత్పత్తిదారుల సమస్యలకు సర్వతోముఖాభివృద్ధి చేసిన వ్యక్తి రంగా గారు. శ్రీరామ ప్రభావం వల్ల ఆంజనేయస్వామివారికి ధీశక్తి అబ్బినట్లు రంగాగారి ప్రతిభాశక్తి వల్లనే ఈనాడు రైతులోకంలో యింతటి చైతన్యం కలగడం జరిగింది. రంగాగారిలో ఎలాటి లోపం చూపించలేక శత్రుపక్షంవారు కొన్ని అభాండములు సృష్టించదలచుకొని సంస్థలు పెట్టాలుంటారని ఆక్షేపిస్తారు. ఇన్ని సంస్థల నిర్మాణానికి రంగాగారు పూనుకొనకపోతే ఆంధ్ర కర్షకలోకంలో యింతటి చైతన్యం కలగదు వేద స్పష్టం"

"గత ఎన్నికలలో రంగాగారి పక్షకారమే కాంగ్రెసుకు లభించకపోతే కాంగ్రెసు కంతటి ఘనవిజయం కమ్యూనిస్టుల కంతటి ఘోరాపజయం కలిగేది కాదు. శ్రీ నెహ్రూ కిరీటంలో కలికతురాయి తొడిగింది. ఆంధ్రధరణులే. కులమతి భేదాలు ప్రాంతీయ వైషమ్యాలు లేక ఒక్క జాతిమీద నడుపుకలిపినాడే ఆంధ్ర జాతి అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రజాతి అభివృద్ధి చెందాలంటే రంగాగారి నాయకత్వం అనివార్యం" అని అన్నారు.

శ్రీ కొత్తి రఘురామయ్య ప్రసంగిస్తూ రంగాగారి చిత్రపటావిష్కరణ మహోత్సవంలో పాల్గొనే సదవకాశం కలిగించినందులకు తాను గర్విస్తున్నామనీ, కొన్నికొన్ని విషయాలలో భారతదేశ అగ్రనాయకులలో రంగాగారొకరిని తాము ఎల్లప్పుడు భావిస్తుంటామని ఆంధ్రదేశ దౌర్భాగ్యం ఒకరిని పెళ్లి పోనివ్వకపోవటం తాము పెళ్లిపోలేక పోవటం అని అన్నారు. రంగాగారి నుంచి తిమ్మోటి యువకులు నేర్చుకోవలసిన విషయాలెన్నో వున్నాయనీ అందులో మొదటిది నిరాడంబర జీవితం రెండవది కలిసి మెలిసి సందర్శించటం అని వివరించారు. రాజకీయ నాయకులు ఎవరిద్వారా తాము పైకి వచ్చారో వారినే తన్ని వేయడం పరిపాటే అని కొనియాడారు. అట్లాకాక నిరంతరం రైతులతో కలిసి పోతారని చెప్పారు.

శ్రీ కల్లూరి వీరయ్య సందేశాలర్పించారు.

భారతప్రధానికి శ్రీ ఐసెన్ హోవర్ ఆహ్వానం

వాషింగ్టన్, ఆగస్టు 14. ప్రపంచ సమస్యలపై సమాలోచనలు జరిపే నిమిత్తం అమెరికా రావలసిందిగా కోరుతూ భారత ప్రధాని శ్రీ నెహ్రూను అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ ఆహ్వానించారు. అసలు శ్రీ నెహ్రూ గత నెల 7 తేదీనాడు శ్రీ ఐసెన్ హోవర్ తో మాట్లాడవలసింది. కానీ అప్పుడు ఆయన అస్వస్థులుగా ఉన్నందువల్ల శ్రీ నెహ్రూ తమ పర్యటనను తాత్కాలికంగా ఆపుచేసుకున్నారు.

రెండవసారి శ్రీ ఐసెన్ హోవర్ ఇచ్చిన ఆహ్వానంపై భారత ప్రధాని తమ పర్యటన కార్యక్రమాన్ని ఎప్పుడు ఎర్పాటు చేసుకుంటారో ఇంకా తెలియలేదని అధ్యక్ష కార్యాలయోద్యోగి ఒకరు చెప్పారు.

విక్రయము సర్వీసు చేయువారు,
జెమ్ అండ్ కంపెనీ
పెన్ స్పెషలిస్టులు, మద్రాసు-1.

రక్తశోధ

బలహీనము, నరముల బలహీనము

మొదలగువాటికి

DESCHIENS' SYRUP

దేశిమన్సు సిరప్పు అను శర్బత్తు

నుపయోగించుడు. ఇది ఆరోగ్యము, బలము యివ్వ గలిగిన దని 30,000 ముప్పైవేల వైద్యులు పొగుడుకొనియున్నారు.

దేశిమన్స్ పారిస్ అను మార్కును గమనించుడు.

అన్నిచోట్లా లభించును.

ఈ రోడ్డు గుర్తు ఏమి తెలుపుతుంది?



దాని అర్థము
నాలుగు రోడ్లు కలిసే
చోటు.

అదే విధముగ, ద్వివిధ రక్షణ మొబిలాయిల్ రెట్టింపు శుభ్రపరచే గుణము కంటి అయిదుదల మంది ఇంజనుకు రెట్టింపు రక్షణ యిస్తుందని యీ చిహ్నము సూచిస్తుంది.

ద్వివిధ రక్షణయిచ్చే

మోబిలాయిల్

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది. కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితమైనది)

V. 2804

ఉతికితే పాడవని ఏ బట్టనైనా
—మీరు తాతావారి
501 బారు సబ్బుతో ఉతకవచ్చును!



నూలు, లినెన్, వైలాన్, మొదలగు ఉతికితే పాడవని అన్ని బట్టలను తాతావారి 501 బారు సబ్బుతో ఉతకండి. అది బాదనక్కర లేకుండానే మీ దుస్తులను శుభ్రము చేయును.
రాల బారు సబ్బుం కంటె దీని ప్రతి పొడ్డులో ఎక్కువ సబ్బు ఉంది. కనుక ప్రతి 501 బారు సబ్బు చాల కాలము ఉంటుంది మరియు మీ దుస్తులను చాల కాలము మన్నేలా చేస్తుంది.

25 ఏళ్లనుండి పారంపర్యముగా నాణ్యతకు పేరు పొందినది
నూటికి నూరు పాళ్లు భారతీయ పెట్టుబడి • నిర్వహణం • సిబ్బంది పాలు

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ శ్రావణ శు॥ ద్వాదశి 1956 సం॥ ఆగస్టు 18 శనివారం
శు॥ ద్వాదశి 11-18 పూపా 12-40
వర్జ్యం 21-40 ల 23-28 వ.
బహు॥ త్రయోదశి ఆగస్టు 19 ఆదివారం.
ఆ॥ త్రయోదశి 18-49 ఉపా 15-41
వర్జ్యం 20-9 ల 21-56 వ.

ఆంధ్రపత్రిక

ఒక తేయని యొకరించి
పరపర సుప్రియము తన మనంబున కగు దా
పౌరుంబు నవినేయుటనికి
కరాయణమ పరమదర్శ పరమంబులెల్లన్
(మహాభారతము)

దుర్ముఖ సం॥ శ్రావణ శు॥ ద్వాదశి

శనివారం

సరిహద్దు తగాదాలు

పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగాలు కేంద్రప్రభుత్వ విధానాలను, ఆలోచనలను సూచించినట్లే రాష్ట్ర శాసన సభల్లో గవర్నర్ల ప్రసంగాలు రాష్ట్రప్రభుత్వాల విధానాలను, ఆలోచనలను సూచిస్తూ వుంటవి. ఈ ప్రసంగాల్లో వివరించిన విధానాలు, ఆలోచనలు పరిస్థితులనుబట్టి సవరణలు పొందుతూ వుండడం సహజం. రాష్ట్రపతి ప్రసంగానికి పూర్తి బాధ్యత కేంద్రప్రభుత్వానిది అయినట్లే, గవర్నర్ల ప్రసంగాలకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు పూర్తి బాధ్యత. కనుకనే మద్రాసు ఆర్థికమంత్రి ఆంధ్ర గవర్నరు ప్రసంగాన్ని విమర్శించినప్పుడు మద్రాసు శాసనసభలో ప్రస్తావించిన అంత మాత్రం దానికే, సమరజనం గానులేదని అనవలసి వస్తున్నది. ఆంధ్ర గవర్నరు ప్రసంగానికి తీసుకు వచ్చి విమర్శించినందునే ఆంధ్ర ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వం మధ్య సరిహద్దుల విషయంలో తగాదాలు జరిగాయనే ఆరోపణలకు అవకాశంవుండదు. కాబట్టి మద్రాసు ప్రభుత్వం ఆంధ్రప్రభుత్వ సూచనకు ఆక్షేపణ తెలుపవలసిన అగత్యంలేదు.

సరిహద్దుల విషయంలో మద్రాసు మంత్రులు ఒకరిద్దరు యథేచ్ఛగానే తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆంధ్ర-మద్రాసు సరిహద్దు సమస్యలను సరిహద్దు నిర్ణాయక సంఘానికి నివేదించాలని మద్రాసు ప్రభుత్వం ఇదివరకే కేంద్రప్రభుత్వానికి సూచించి యుండలేదా? ఆంధ్రప్రభుత్వం కూడా అదే సూచనను మరికొన్ని వివరాలతో చేయడంలో 'మర్యాదగా' ప్రవర్తించలేదనడం సమంజసమా? కేంద్రప్రభుత్వానికి సూచనలను చేసినంత మాత్రాన రెండు రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమస్యలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడానికి ప్రయత్నించరాదనే నిషేధం లేదుగదా! ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు కలిసి [illegible] ప్రభుత్వానికి [illegible] యుంటే ప్రశంసనీయంగానే వుండేది. అది జరుగనంత మాత్రాన ఏ ప్రభుత్వమూ ఇంతవరకూ రెండు రాష్ట్రాల మధ్య వుంటున్న సఖ్యత, సామరస్యాలను భగ్నం చేయగల చర్యలను తీసుకోవడం ఎంత మాత్రం వాంఛనీయంగాదు.

ఇక సరిహద్దు సమస్యల విషయంలో ఆంధ్రప్రభుత్వ విధానం సబబుగా లేదనే మద్రాసు ఆర్థికమంత్రి విమర్శ సహేతుకంగా లేదని స్పష్టం చేయవలసి వున్నది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం పూర్తి అయ్యేవరకూ సరిహద్దు సమస్యల విచారణను వాయిదా వేయాలనే సూచన ప్రమాదభరితమైందనే వాదంతో అంగీకరించడం కష్టం. సరిహద్దు సమస్య ఏదో ఒకటి రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైలేదు. కాబట్టి కేంద్రప్రభుత్వం ముందు సరిహద్దుల నిర్ణయానికి కొన్ని సూత్రాలను, ఒక ప్రాతిపదికనుతయారు చేయవలసి వుంటుంది. సూత్రాలు, ప్రాతిపదిక సిద్ధమైతే సరిహద్దుల నిర్ణయంలో అక్రమాలు, అన్యాయాలు జరిగాయనే ఆరోపణలకు అవకాశంవుండదు. కాబట్టి మద్రాసు ప్రభుత్వం ఆంధ్రప్రభుత్వ సూచనకు ఆక్షేపణ తెలుపవలసిన అగత్యంలేదు.

[illegible] ఆర్థికమంత్రి ఆంధ్ర [illegible] ప్రసంగాన్ని విమర్శించినట్లే మద్రాసు శాసనసభలో [illegible] అంత మాత్రం దానికే, సమరజనం గానులేదని అనవలసి వస్తున్నది. ఆంధ్ర గవర్నరు ప్రసంగానికి తీసుకు వచ్చి విమర్శించినందునే ఆంధ్ర ప్రభుత్వం మద్రాసు శాసనసభలో [illegible] అనవలసి వస్తుంది. [illegible] శాసనసభలో ముఖ్యమంత్రి పారి ఆక్షేపణను ఆంధ్ర ముఖ్యమంత్రికి తెలిపి యుండవచ్చును. ఆంధ్ర గవర్నరు ప్రసంగంపై రాష్ట్ర శాసనసభలో అభిప్రాయాలను వెల్లడించడంలో ఆర్థికమంత్రి కాంత తొందరపాటుతో ప్రవర్తించారనే చెప్పాలి.

మద్రాసు ఆర్థికమంత్రి ప్రసంగం ఆంధ్ర శాసనసభ సభ్యులకు ఆందోళన కల్గించడం సహజమే. శాసనసభలో ఈ వ్యవహారం ప్రస్తావనకు రాగా ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి తాము ఆ ప్రసంగాన్ని విమర్శనాదృష్టితో చూడలేదని, మరొకసారి ఆ ప్రసంగాన్ని పరిశీలించి తమ అభిప్రాయాన్ని వెల్లడించగలమని ప్రకటించారు. వారు తమ అభిప్రాయాన్ని ప్రకటించడానికి పూర్వం మద్రాసు ఆర్థికమంత్రి ఉద్దేశాన్ని తెలుసుకోగలరని ఆశింపవచ్చును. ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసిన తరువాత శాసనసభ ఈ వ్యవహారాన్ని చర్చించితే, తిరిగి మద్రాసు శాసనసభ ఆంధ్రశాసనసభ వైఖరిని చర్చింపవచ్చును. ఈ విధంగా రెండు రాష్ట్రాలమధ్య వైషమ్యాలు, స్పర్థలు ఏర్పడ[illegible]ను. ఇటు మద్రాసు [illegible]భుత్వము, మద్రాసు శాసనసభ, అటు ఆంధ్రప్రభుత్వమూ, ఆంధ్ర శాసనసభ నిగ్రహంతో [illegible]సమస్యను పరిశీలింపగలరనే విశ్వాసం.

సూయజ్ సభ వివరాలు

చడం ఉచితం అని భారత ప్రతినిధి శ్రీ మీనన్ సూచించిన విధాన, శ్రీ లాయిడ్ నే అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆపైన ఐక్యరాజ్యసమితిలో సభా నిర్వహణ విధానాన్ని అధ్యక్షులు అనుసరించాలని వచ్చిన సూచనను కూడా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

చర్చనీయాంశాలను వేళే నిర్ణయించవలసిన పనిలేదనీ, ఏ విషయం చర్చించడానికి వచ్చారో అందరికీ తెలుసనీ భారత, రష్యన్, అమెరికన్ విదేశాంగ మంత్రులు చేసిన సూచనలనుకూడా సభ ఆమోదించింది.

వోటింగ్ ద్వారా నిర్ణయాలు చెయ్యాలా వద్దా అనేది ముందే నిర్ణయించడంకంటె, అవసరం వచ్చినప్పుడల్లా ఎప్పటికప్పుడు ఎలా నిర్ణయించడం మంచిదో తేల్చుకొంటూ ఉండడం మంచిదనికూడా అందరూ ఒక అభిప్రాయానికి వచ్చారు.

మరోసభ జరగాలని రష్యా అభిప్రాయం

ఈ సభను సమావేశపరిచిన విధానం తృప్తికరంగా లేదంటూ రష్యా ప్రతినిధి శ్రీ షెపీలాల్ రష్యా ఏ అభిప్రాయంతో ఈ సభలో పాల్గొంటున్నదో వివరించారు.

ఈ సమావేశానికి ఏయే దేశాలకు ఆహ్వానం పంపాలనికాని సభ ఉద్దేశాలను గురించికాని సూయజ్ తో ప్రత్యక్ష సంబంధంకల ముఖ్యదేశం ఈజిప్టుతో సంప్రదించకపోవడం విమర్శనీయం అని శ్రీ షెపీలావ్ అన్నారట.

ఈ 24 దేశాలనే కాక ఇంకా ఆరబ్ దేశాలను, 1888 ఒప్పందంలో సంబంధంకల యుగోస్లావియా, తూర్పు జర్మనీ మొదలైన దేశాలనూ, కాలువను వినియోగించు కుంటున్న అన్ని దేశాలనూ ఆహ్వానించాలని ఈజిప్టు చేసిన సూచనను ఆమోదించడం మంచిదన్నారు. పైగా ఇటువంటి అంతర్జాతీయసభను కైరోలో జరపవలసిందన్నారు.

ఈ లోపాలున్నప్పటికీ నేటివిషయస్థితి తేలగి, అసలు సమస్య శాంతియుతంగా పరిష్కారంకావడల అవసరం అనే అభిప్రాయంతో మాత్రమే రష్యా ఈ సభలో పాల్గొంటున్నదని చెప్పారు.

ఇదిమొదటిమెట్టు మాత్రమే

సూయజ్ సమస్య పరిష్కారంకోసం రాయబారాలకు ఈ సభ మొదటిమెట్టు మాత్రమే అని భావించాలని శ్రీ షెపీలావ్ అన్నారు.

ఈజిప్టు జాతీయ స్వత్వాలకు భంగం కలగనివిధంగా, కాలువలో రవాణా స్వేచ్ఛను సాధించడంకోసం మరోసారి సమావేశం జరపడానికి ఈ సభను వినియోగించాలని సూచించారు.

పశ్చిమార్థగోళంలో రష్యాకు కలిగే [illegible] పోయేసాక్షు లేదు. [illegible]గా శాంతి నిర్మపడి, ఈ కాలువ లభ్యపడ్డ అంతర్జాతీయ సహకారం కొనసాగడమే రష్యా వాంఛ అని శ్రీ షెపీలావ్ స్పష్టపరిచారు.

తొంభై నిమిషాలలో ఈ తతంగం అంతా అందరిమధ్య సమరసభావంతో ముగియడం సూయజ్ సభకు శుభసూచకం అని అనేకులు భావిస్తున్నారు.

డలెస్ ప్రతిపాదన

మధ్యాహ్నం సమావేశంలో అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డలెస్ సూయజ్ పై అంతర్జాతీయాధికారం ఏర్పరచడానికి నాలుగుసూత్రాల ప్రణాళిక ఒకటి సూచించారు.

శ్రీ డలెస్ ప్రణాళికకు మూలం నాలుగు ప్రాథమిక సూత్రాలున్నాయట. అవి—

1. సూయజ్ కాలువపై అధికారాన్ని, రవాణాను 1888 ఒప్పందం ప్రకారం స్వేచ్ఛగా సమర్థంగా నిర్వహించాలి.

2. ఈ కాలువలో రవాణా నిర్వహణకి, ఏదేశం రాజకీయ విధానాలతోనూ సంబంధం ఉండనివ్వకూడదు.

3. ఈజిప్టు న్యాయమైనహక్కుల్ని గుర్తించాలి. ఈజిప్టుకురావలసిన ధనం సంగతి కూడా న్యాయంగానే ఆలోచించాలి.

4. పాత కంపెనీకి పరిహారం చెల్లించితీరాలి.

ఈ సూత్రాల ప్రకారం శ్రీ డలెస్ ఈ క్రింది 4 అంశాల పథకాన్ని సూచించారు.

1. 1888 ఒప్పందం ప్రకారం కాలువలో రవాణా నిర్వహించే బాధ్యతను ఒక ఒప్పందాన్ని అనుసరించి ఒక అంతర్జాతీయ సంస్థకు ఒప్పగించాలి. దీన్ని ఐక్యరాజ్య సమితితో అనుబంధించాలి. ఈ సంస్థలో ఈజిప్టుకి కూడా ప్రాతినిధ్యం ఉంటుంది గాని ఏ ఒక్క దేశానికాక్కాని, ఏరాజ్యాల వరానికి గాని ఇందులో ప్రాబల్యం చిక్కనివ్వకూడదు. ఇందులో ఏరాజ్యం అధికారానికీ అవ్యాయం జరుగుతోందనే ప్రసక్తి ఉండదు.

2. ఈజిప్టుకు న్యాయమైన లబ్ధి ఇవ్వాలి.

3. పాత కంపెనీకి న్యాయమైన పరిహారం చెల్లించాలి.

4. ఈజిప్టుకీ, కంపెనీకీ చెందవలసిన లాభాలు, పరిహారాలవిషయం లో ఒప్పందం కుదరకపోతే, అంతర్జాతీయ న్యాయ సంస్థచేతి ఒక పరిష్కారాన్ని నియమింపచేసి, తగవును తీర్చాలి.

అయితే ఈపథకం నిక్కచ్చిగా ఇలా ఉండాలని లేదు, మార్పులు చేసుకోవచ్చు అని శ్రీ డలెస్ అన్నారు.

పైగా దీనిపై ఈజిప్టు అభిప్రాయాలు కూడా తెలుసుకోవాలన్నారు.

ఈ తీవ్ర పరిస్థితికి దారితీసిన కారణాలు, చరిత్ర అన్నీ వివరించి శ్రీ డలెస్, ఆసలు సమస్యకు అంతా మూలం నమ్మకాలు పోవడంఅన్నారు. ఆ నమ్మకాలు తిరిగి అందరికీ కలగాలీ అంటే కాలువపై నిర్వహణా ద్రవ్య వ్యవహారాలతోసహా — అన్ని బాధ్యతల్నీ ఒక అంతర్జాతీయ సంస్థకు ఒప్పగించడమే అన్నారు. కాలువ నిర్వహణలో ఈజిప్టు పెత్తనం ఉండకూడదన్నారు.

శ్రీ డలెస్ చెప్తున్నదంతా ఒప్పుకుంటే, రవాణా ఈజిప్టు చిత్తంవచ్చిన ప్రకారం జరుగుతుందన్నమాట. అంటే ఆర్థికంగా ఈ కాలువలో రవాణాపై ఆధారపడే దేశాల ప్రాణాలన్నీ ఈజిప్టు చేతిలో ఉంటాయన్నమాట.

కొన్ని దేశాలకు ఈ పరిస్థితి కలవరం కలిగిస్తోంది. ఈ దేశాలపట్ల ఈజిప్టు విరోధభావం స్పష్టపడుతూనే ఉంది. ఈ రవాణాను ఏ దేశం జాతీయం రాజకీయ విధానానికీ పరికరం కానివ్వడానికి వీల్లేదు, కానివ్వరు అని శ్రీ డలెస్ అన్నారు.

శ్రీ డలెస్ పథకాన్నీ, వాదాన్నీ పోర్చుగీస్, స్వీడిష్ విదేశాంగమంత్రులు బలపరిచారు. ఇటలీ విదేశాంగమంత్రి అందరికీ సమ్మతమైన పరిష్కారమార్గం కనిపెట్టడం అవసరం అన్నారు.

ఈజిప్టు హక్కులను మన్నించాలనీ, అవసరమైతే 1888 ఒప్పందంలోనికి మరికొన్ని దేశాలనుకూడా చేర్చి మరోసారి ఒప్పందంచేసుకుని రవాణాస్వేచ్ఛ కాపాడుకోడం కష్టమేమీ కాదనీ ఇండోనీషియా విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ గనీ అన్నారు.

తరువాత ఫ్రాన్సు సూచనపై సభను వాయిదా వేశారు.

భారతీయుల మాట వినడం మంచిది

నిన్నటి సభ ఇంతి సమరసంగా సాగిపోవడానికి ఈ కిందిని కారణాలు కొనవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నారు:

శ్రీ నాసర్ తన ప్రతినిధి ఆలీసబ్రీని లండన్ పంపించడం, ఆదివారంనాడు పత్రికా ప్రసంగంలో శ్రీ నాసర్ నిరావేశధోరణి, బ్రిటన్‌లో కొంతి ఆవేశాలు చల్లబడి స్థిరంగా ఆలోచనలు తోచడం.

శ్రీ నాసర్ నిగ్రహానికీ, ప్రతినిధిని లండన్ పంపడానికీ భారత దేశం, ఇతర ఆసియా దేశాల అనువయం కారణం కొనచ్చుకుంటున్నారు.

ఇవన్నీ గమనించే "మాంచెస్టర్ గార్డియన్" పత్రికలో నిన్న ఇద్దరు వ్యాసకర్తల వ్యాసాల్లోనూ, సంపాదకీయంలోనూ కూడా "భారతదేశం సలహాకు జాగ్రత్తగా వినడం మంచిది," అని వ్రాశారు.

రష్యాకి బదులు భారతదేశం ఈజిప్టు తరఫున వ్యవహరిస్తున్నదనే భావం కూడా సభలో సమరస భావానికి కొంత తోడ్పడి ఉంటుంది. అయితే ఈజిప్టు తరఫున వ్యవహరిస్తున్నారంటే భారతీయ ప్రతినిధులు ఒప్పుకోరు.

శ్రీ మీనన్ రాజీ మార్గం సూచించారా

తెరవెనక ఒక రాజీపద్ధతికి పాశ్చాత్యులను ఒప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ముఖ్యంగా భారత ప్రతినిధి శ్రీ మీనన్ ఒక పద్ధతిని తయారు చేశారనీ పాశ్చాత్య యూరోపియన్ వర్గాలవారు చెప్తున్నారు.

సూయజ్ రవాణాపై అంతర్జాతీయ యాజమాన్యానికి బదులు, అంతర్జాతీయ పర్యవేక్షణ ఉండాలని శ్రీ మీనన్ రాజీ సూచిస్తున్నారని చెప్తున్నారు.

కాని ఇది నిజమా కాదా భారత ప్రతినిధి వర్గాలవల్ల రూఢి కావడం లేదు. పర్యవేక్షణకు నియమించే ఈ అంతర్జాతీయ సంఘానికి ఐక్యరాజ్య సమితికీ ప్రత్యక్ష సంబంధం ఉండాలని శ్రీ మీనన్ ప్రతిపాదన అనుకుంటున్నారు.

డలెస్ పథకం సమ్మతం కాదు

శ్రీ డలెస్ నిన్నటి మధ్యాహ్నం సభలో సూచించిన పథకం సమ్మతం కాదని భారతీయ వర్గాలవారు వ్యక్తిగత ప్రసంగాల్లో అంటున్నట్లు కూడా విన వస్తోంది.

భారత మంత్రి శ్రీ కృష్ణమీనన్ నిన్న ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ పినోతో గంటపైగా ప్రసంగించారు. డలెస్ పథకం ఈజిప్టు జాతీయవాదులకు భంగం అని శ్రీ మీనన్ వాదించారట.

కాని ఫ్రెంచి మంత్రి అంతర్జాతీయ పర్యవేక్షణ చాలదనీ, పూర్తి అధికార సంస్థ ఉండితీరాలనీ వాదించారట. శాంతియుత పరిష్కారం వాంఛనీయమే కాని, దానికోసం తమ సిద్ధాంతాన్ని వొదులుకోనేది లేదని ఫ్రెంచి మంత్రి స్పష్టపరిచారట.

నిజానికి శ్రీ మీనన్ సూచిస్తున్న పర్యవేక్షణ చాలదనే, అమెరికా, బ్రిటన్‌ల అధికార సూచనకే మధ్య తేడా అంతా పట్టుదలలకు పోవలసినంత జేవురు "సూయజ్ కెనాల్ గార్డియన్" పత్రిక వ్రాసింది. బ్రిటన్ కొంత పట్టుదల సడలించుకోడం మంచిదని ఈ పత్రిక సలహా ఇచ్చింది.

డలెస్ పథకాన్ని ఈజిప్టు నిరాకరణ

లండన్, ఆగస్టు 17: సూయజ్ సభలో శ్రీ డలెస్ ప్రతిపాదించిన పథకాన్ని ఈజిప్టు ఆమోదించదనీ, ఈజిప్టు ఆ కాలువపై తనహక్కులను వీసమెత్తైనా వొదులుకోదనీ, నిన్న లండన్ చేరుకొన్న నాసర్ ప్రతినిధి శ్రీ ఆలీ సబ్రీ పత్రికా ప్రసంగంలో స్పష్టపరిచారు.

ఈజిప్టుపై బలప్రయోగం జరిగితే ప్రజలందరూ స్వదేశరక్షణకు పోరాడగలరని మరోసారి స్పష్టపరిచారు.

కాలువపై ఇతర దేశాలకు ఎంతమాత్రం హక్కు లేదు. ఇతరదేశాలకు ఉన్న హక్కు అల్లా రవాణా కోసం వ్యాపారరీత్యా రావడంవరకే.

విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ, సమావేశ వ్యవహారాలను పరిశీలించడానికే తాము లండన్ వచ్చారనీ, సమస్య పరిష్కారానికి శ్రీ నాసర్ ఒక పథకం తయారుచేశారు. కాని, దానిపై ఇతర ప్రతినిధులతో రాయబారాలు జరిపే అధికారం తమకు లేదనీ శ్రీ సబ్రీ తెలియచేశారు.

లండన్ పథకంపై శ్రీ నాసర్ సూచించిన విస్తృత అంతర్జాతీయ సమావేశమే మంచిదన్నారు.

ఈజిప్టుపై బలప్రయోగం జరిగితే రష్యా సహాయం అడుగుతారా అని ప్రశ్నించగా శ్రీ సబ్రీ జవాబివ్వలేదు.

టర్కీ, ఇరాన్, పాకిస్తాన్ లచర్చ

సూయజ్ సభకు వచ్చిన టర్కీ, ఇరాన్, పాకిస్తాన్ ప్రతినిధులు నిన్న సమావేశమై, ఏ పరిష్కారం అయినా ఈజిప్టుకు న్యాయం చేకూర్చేది, స్వేచ్ఛగా రవాణాజరిగేదీ అయుండాలని తీర్మానించుకున్నారు.

ఇరాక్ మధ్యవర్తిత్వం అడిగినమాట నిజం

బాగ్దాద్, ఆగస్టు 17: సూయజ్ పై వివాదంలో బ్రిటన్ ఈజిప్టుల మధ్య మధ్యవర్తిత్వం నెరపవలసిందని ఈజిప్టు విదేశాంగమంత్రి డా॥ ఫౌజీ స్వయంగా ఇరాక్ సెనేటర్ తఫీక్ ద్వారా ఇరాక్‌ను కోరారని ఇరాక్ విదేశాంగ శాఖాధికారి నిన్న ప్రకటించారు.

డా॥ ఫౌజీ ఇతర అరబ్ రాజ్యమండలి ప్రతినిధులనుకూడా మధ్యవర్తిత్వం నెరపాలని కోరారని కూడా చెప్పారు. శ్రీ నాసర్ సూచించిన మరో అంతర్జాతీయ సమావేశం నూదనను బలపరచాలని కూడా॥ ఫౌజీ అరబ్ ప్రతినిధులకు విజ్ఞప్తిచేశారట.

మధ్యవర్తిత్వం ఈజిప్టు ఆడగలేదని లండన్‌లో నాసర్ ప్రతినిధి శ్రీ సబ్రీ అన్నారు.

అడిగిన సంగతి తెలియదని లండన్‌లో ఉన్న టర్కీ, ఇరాన్, పాకిస్తాన్ ప్రతినిధులు కూడా అన్నారు.

నాసర్ రాకపోవడం మంచిదయింది

లండన్, ఆగస్టు 17: సూయజ్ సభకు శ్రీ నాసర్ రాకపోడమేమంచిదయిందని బ్రిటిష్ కార్మిక వాయకుడు శ్రీ ఎస్టారిన్ బెవాన్ "ట్రేడ్ యూనియన్" పత్రికలో వ్రాశారు. శ్రీ నాసర్ వచ్చి ఉంటే శ్రీ ఈడెన్‌తో వ్యక్తిగత సంఘర్షణ సంభవించి ఉండేదన్నారు. శ్రీ ఈడెన్ రేడియో ప్రసంగంలో నాసర్ పై దూషణవిమర్శలు అనుచితం అని శ్రీ బెవాన్ అభిప్రాయం.

బ్రిటన్ చేస్తున్న సైనికసన్నాహం అంతా జాగ్రత్తకోసమే అయితే కార్మికపక్షం బలపరుస్తుందికాని, లండన్ సభ విఫలమైనపక్షంలో వెంటనే ప్రయోగించడానికైతే కార్మికపక్ష సమ్మతించదని శ్రీ బెవాన్ అన్నారు.

పెనామా ప్రతినిధి నిరసన

పెనామా, ఆగస్టు 17: పెనామాను సూయజ్ సభకు ఆహ్వానించనందుకు నిరసన తెలుపుతూ, సూయజ్ పై లండన్ సభ ఏ నిర్ణయాలు తీసుకున్నా అవి పెనామా కాలువకు వర్తించనివ్వరని పెనామా అధ్యక్షులు నిన్న ప్రకటించారు.

సర్వ స్వతంత్ర దేశాల సమస్య

డా॥ సుకర్నో ప్రకటన

జకర్తా, ఆగస్టు 17: ఈజిప్టువాస్తవ సంరక్షణ శాంతి సంరక్షణలకోసమే, ఇండోనీషియా సూయజ్ సభలో పాల్గొనడానికి నిర్ణయించిందని అధ్యక్షుడు డా॥ సుకర్నో ప్రకటించారు.

సూయజ్ సమస్య కేవలం ఈజిప్టు సమస్యేకాదు. వలసరాజ్యాలు, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన సర్వదేశాలకూ సమస్యే అని డా॥ సుకర్నో అన్నారు.

పాత ఒడంబడికలన్నీ మార్చెయ్యాలి

పాశ్చాత్య దేశాలకోసం ఆర్థిక జీవనం భిన్నమై పోతున్నట్లు ప్రసంగిస్తున్నందుకు ఇండోనీషియా విదేశమంత్రి విమర్శించారు. సూయజ్ కాలువ పాశ్చాత్యులకే కాదు, ఆసియా రాజ్యముల ఆర్థిక జీవనానికి కూడా ప్రాణాధారమైనదే.

కాని ఈజిప్టు జాతీయం చేసినదికంపెనీనే కాని, అంతర్జాతీయ ఒప్పందాన్ని తిరస్కరించ లేదు.

అంతర్జాతీయ ఒప్పందాలు, న్యాయాలూ సంప్రదాయాలూ అందరూ పాటించాలని శ్రీ ఈడెన్ చేసిన విజ్ఞప్తిపై వ్యాఖ్యానిస్తూ, పాత ఒప్పందాలు మొదలైనవన్నీ కాలదోషము పట్టినవనీ, అవి అన్నీ ఈనాటి పరిస్థితులకు అనుకూలంగా లేవనీ శ్రీ అబ్దుల్ గనీ అన్నారు. ఆధునిక పరిస్థితులకు ఎంతగానో మారిపోయిన అంతర్జాతీయ వ్యవహారాలకు అనుగుణంగా వాటి నన్నిటినీ సవరణ చెయ్యడం అవసరం అన్నారు.

మర్యాదలను తప్పలేదు

మద్రాసు మంత్రికి సమాధానం

కర్నూలు, ఆగస్టు 17: ఆంధ్ర మద్రాసు సరిహద్దుల సమస్యను, గవర్నరు తమ ప్రసంగంలో వివరించడంలో రాష్ట్రప్రభుత్వ వైఖరిని వివరించాలనే ఉద్దేశ్యంతప్ప మరేమీ లేదు అధ్యక్షా మన ప్రభుత్వవైఖరి మద్రాసు ప్రభుత్వానికి తెలియజేసిన ఆరువారాల అనంతరం, గవర్నరు ఈ ప్రస్తావన చేయడం జరిగింది. కాబట్టి మనము అంతరాష్ట్రీయ మర్యాదను అతిక్రమించడంగాని, మద్రాసు ప్రభుత్వాన్ని ఆశ్చర్యపరిచేటంచేయాలని అనుకొనడంగాని యేమీలేదని, ఇందువల్ల స్పష్టమౌతుంది" అని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి మద్రాసు శాసనసభలో ఆశాసనసభా వాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగానికి ప్రత్యుత్తరంగా ప్రకటించారు.

"ఏలైనంతత్వరలో, సాధ్యమైనంత సామరస్యభావంతో, మద్రాసులోనూ సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవాలనే ఆదుర్దాపడుతున్నాము. బహిరంగంగా వివాదాలకుదిగితే, వ్యవహారాలు సాఫీగా సాగవని మనం ఇదివరకే గ్రహించాము. భారతప్రభుత్వం సరిహద్దుల నిర్ణయానికి ఏవైనా మూలసూత్రాలు నిర్ణయిస్తే, వాటిని ఆధారంగా తీసుకుని పరస్పరం సంప్రదింపులద్వారాగాని, మధ్యవర్తిత్వం ద్వారాగాని, సంతృప్తికరమైన పరిష్కారం కుదుర్చుకోవడం ఆసాధ్యంగాదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఇవాళ శాసనసభలో ప్రశ్నోత్తరాలు పూర్తికాగానే నిన్న వాగ్దానం చేసిన ప్రకారం ముఖ్యమంత్రి గోపాలరెడ్డి యీ విషయ ప్రకటన చేశారు.

"ఆంధ్ర గవర్నరు ప్రసంగంపై మద్రాసు శాసనసభలో, శాసనసభ్యులు వాయపడు విమర్శ చేసినట్లు పత్రికలలో చూచాను. అయితే ఆయన చేసినట్లు పత్రికలలో ప్రచురణ అయిన విమర్శలు యెంతవరకు నిజమో నాకు తెలియదు. ఈ సరిహద్దు సమస్యపై, మద్రాసు ప్రతుత్వంతో చర్చలు, సంప్రదింపులు జరిగాయి. కొంత అపోహ కూడా ప్రబలినట్లు భావిస్తున్నాను. ఈ సమస్యపై చర్చలు సంప్రదింపులు జరిగిన సంగతి మీరెరిగినదే. పీటివల్ల కొంత అభివృద్ధి కనిపించింది కాని పూర్తి ఒడంబడిక కుదరలేదు. 1955 నవంబరులో, ఏ ఘట్టంలో సంప్రదింపులు జరిపితేబాగా, ఆ ఘట్టం నుండి ప్రారంభిద్దాము, అని మద్రాసు ముఖ్యమంత్రి 1956 ఏప్రిల్ 6-వ తేదీన నాకు వ్రాశారు. మేము ఆ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాము. అదీగాక, దేశమంతటా రాష్ట్రాల పునర్నిర్మాణానికి సంబంధించిన పరిణామాలను కూడా మేము దృష్టిలోకి తీసుకోవలసి వచ్చింది. ఇలాంటి సరిహద్దు సమస్యలు మిగతా రాష్ట్రాల మధ్యకూడా ఉన్నదని, ఒక్క ఆంధ్ర దక్షిణ సరిహద్దే గాకుండా ముందేర్పడబోయే ఆంధ్ర ప్రదేశకు యితరత్రా గూడా సరిహద్దుల సమస్య వస్తుందని మేము గమనించవలసి వచ్చింది. మద్రాసు ఆంధ్ర సరిహద్దులను ఒక పద్ధతిలో పరిష్కరించుకొని, మిగతా రాష్ట్రాలతో సరిహద్దుల నిర్ణయం విషయంలో అవలంబించే పద్ధతి నే వర్తింపజేయకపోతే, ప్రజలముందు మాదర్యాదను సమర్థించుకోవడం చాలా కష్టమని మేము భావించాము. అందువల్లనే సరిహద్దు సమస్యల పరిష్కారం విషయంలో, అన్ని రాష్ట్రాలకు వర్తించగలిగే మూలసూత్రాలను కొన్నింటిని నిర్వచించాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని మేము కోరాము. జూన్ 20 తేదీ మాఅభిప్రాయాన్ని వివరిస్తూ మద్రాసు ముఖ్యమంత్రికి వ్రాశాను. భారత ప్రభుత్వానికి మేము వ్రాసిన ఉత్తరం సకలకూడా మద్రాసు ముఖ్యమంత్రికి సంపాము. గవర్నరు తమ ప్రసంగంలో, యీ సరిహద్దు సమస్యను ప్రస్తావించారంటే మన ప్రభుత్వ వైఖరిని వివరించడానికి తప్ప, వేరే ఉద్దేశ్యం మేమీలేదు. ఆదివారమనవైఖరిని మద్రాసు ప్రభుత్వానికి తెలియజేసిన ఆరువారాల తరువాతే యీప్రస్తావన జరిగింది. జూన్ 20 న మేము మద్రాసు ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన తరువాత, యిప్పటి సంప్రదింపులకు మద్రాసు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపే ఉత్తరమేమీ ఆయనవద్ద నుండి వాకురా లేదు కాబట్టి మనము అంతర్రాష్ట్రీయ మర్యాదను అతిక్రమించలేదని, మద్రాసు ప్రభుత్వానికి ఆశ్చర్యం కలుగజేయాలని సంకల్పించలేదని స్పష్టమవుతున్నది భారత ప్రభుత్వంనుండి సమాధానం వచ్చిన తరువాతి, అందులోని సూచనలను సలహాలను దృష్టిలో పెట్టుకు, యీసమస్యను పునః పరిశీలించడానికి సంతోషంగా తయారవుతాం.

నంపాదకునకు లేఖలు :

గాంధీ పాఠశాలల ఉపాధ్యాయులు

హరిజనులకు ఇళ్ళస్థలాలు

మంజూరు తతంగాన్ని సుగమంచేసే యోచన

కర్నూలు, ఆగస్టు 17: ప్రభుత్వానికి అభ్యంతరంలేని పారంబోకులలో ఇళ్లు కట్టుకున్న హరిజనులను వెళ్లగొట్టకుండా చూడాలని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు శాసనసభలో శ్రీ వి. విశ్వేశ్వరరావు తీర్మానంపై చర్చ సందర్భంలో కలుగజేసుకుంటూ హామీ నిచ్చారు.

హరిజనులకు ఇళ్ళస్థలాలు మంజూరు చేసేందుకు వాటిని స్వాధీనపర్చుకునే విధానం సూక్ష్మీకరించడానికి మూడా ప్రభుత్వం సుముఖంగా వున్నదని చెప్పారు.

ముఖ్యమంత్రి హామీ యిచ్చినందున శ్రీ విశ్వేశ్వరరావు తమ తీర్మానం వుపసంహరించుకున్నారు. నేడు శాసనసభ అధికార వ్యవహారాలు చర్చించింది. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర అధ్యక్షత వహించారు.

భూమి స్వాధీనపు చట్టంక్రింద హరిజనులకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలనీ, ఇందుకు సంబంధించిన కార్యక్రమం సూక్ష్మీకరించే నిబంధనలు రూపొందించాలని శ్రీ విశ్వేశ్వరరావు తీర్మానం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు యీ తీర్మాన సారాంశాన్ని సమర్థించారు. ఇళ్లస్థలాల మంజూరులో అనవసర జాప్యాన్ని విమర్శించారు. గ్రామాలకు సమీపంలో నే స్థలాలు ఇవ్వాలిగాని దూరంగా వు

ద్విభాషాబొంబాయిపట్ల రాష్ట్ర కాంగ్రెస్ వైఖరి

సుముఖంగానే ఉండే సూచన: అహమదాబాదులో క్రమ శాంతి

అహమ్మదాబాదు, ఆగస్టు 16: బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా చేయాలన్న నిర్ణయానికి గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు ఆమోదం తెలుపగలదనే ప్రముఖ కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఆదివారంనాడు సమావేశ మవుతుంది. మొత్తం 180 మందిలో సుమారు అయితే 12 మంది దీనిని వ్యతిరేకిస్తారని తెలుస్తున్నారు.

శ్రీ ఢేబర్, శ్రీ మొరార్జీ, శ్రీ ఖండూభాయి దేశాయి, ప్రభృతులు సమావేశానికి వస్తారు.

బొంబాయిపై నిర్ణయానికి నిరసనగా వీరంగాం పురపాలకులు తమ రాజీనామాలను పంపించారు. ఇంకా అనేక పంచాయతీలనుండి కూడా రాజీనామా వార్త లందాయి.

బరోడానుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇందూభాయి అమిన్, ఇద్దరు కాంగ్రెసు శాసన సభ్యులు రాజీనామా నిచ్చారు. పార్లమెంటు కాంగ్రెసు సభ్యుడు శ్రీ శాంతిలాల్ షా కూడా రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

నగరంలో పరిస్థితి మెరుగు

నేడు నగరంలో క్రమేపీ మామూలు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక పోస్టుమాదిరి రాళ్లు రువ్విన సంఘటన మినహా అంతా ప్రశాంతంగా నే వున్నది. అత్యావశ్యకులనుంచించడంగుకు 12 మంది గాయపడ్డారు. ఆస్పత్రిలో ఇద్దరు చనిపోయారు.

10 లక్షల సంతకాలు

బొంబాయి నిర్ణయానికి నిరసనగా 10 లక్షల మంది కాలు సేకరించి రాజ్యపతి అధ్యక్షులకి యీ నెల 20 న సమర్పించాలని మహా గుజరాత్ విద్యార్థి సమితి, పి. యస్. పి. సభ్యులు ప్రయత్నిస్తున్నారు. పరిగా ఆదివారం రాష్ట్రపతిగా రాష్ట్రాల బిల్లుపై సంతకం చేసినట్లయితే, ముఖ్య పార్టీల నివారణకోసం, కాంగ్రెసువాదులు, ఆందోళనలో ఉద్యమంలో చేరారు. వీరు [illegible] ఈ విజ్ఞప్తి పత్రం [illegible] మంది రోజుల అల్లర్లలో [illegible] మరణించినవారి సంఖ్య 17.

బొంబాయి నిర్ణయానికి ఆమోదం [illegible] మంత్రికాలు సేకరిస్తున్నట్లు వెలువడిన వార్తలు సత్యదూరమని ప్రభుత్వం ప్రకటించింది.

కావుత్‌పై నేరం

కర్ఫ్యూ ఉల్లంఘన నేరానికి అరెస్టయిన శ్రీ అమల్ దేశాయి శ్రీ జేంద్ర మెహతాలను నేడు విడుదల చేశారు. పార్లమెంటు పి. యస్. పి. సభ్యుడు శ్రీ హెచ్. వి. కావుత్ పై నేరం విచారణ పై పైంబరు 21 వాటికి వాయిదా వేశారు.

మహారాష్ట్ర కాంగ్రెసు ప్రముఖుని వధ

అల్లరి మూకల చర్య

పూనా, ఆగస్టు 16: ధులాయిలో నిన్న స్వాతంత్ర్య దినోత్సవ సభ ఏర్పాటుచేసినందుకు పల్నీరు ఖాందేష్ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. యం. బాసార్‌ను ఉద్రిక్తులైన అల్లరి మూక చుట్టు ముట్టి కొట్టి చంపింది.

సంయుక్త మహారాష్ట్ర సమస్యపై ఈయన "కూట తప్పాడన్న" నేరానికి కొందరు ఈయనను సభ జరుపవద్దని బెదిరించారట. కాని ఆయన లెక్కచేయకుండా సభజరిపారు. ఉపన్యాసం ముగించి తిరిగి వెడుతూండగా కొందరు ఆయన్ను నిలివేసి మోది చంపారు.

పాక్ ముస్లింలీగ్ కార్యదర్శి అరెస్టు

కరాచీ, ఆగస్టు 16: పాకిస్తాన్ ముస్లింలీగ్ సంయుక్త కార్యదర్శి శ్రీ మంజర్-ఎ-ఆలం మరో 46 మంది "ప్రభుత్వ ధిక్కరణ ప్రోత్సాహం" నేరంపై అరెస్టయినారు.

మొన్న బహిరంగ సభలో పాక్ ప్రధానిని వెక్కిరించి పేళ్లకోశం జరిపి ప్రదర్శనలు చేయించిన ఫలితంగా యీ అరెస్టులు చేశారు.

సెహోర్‌లో భూకంపం

భోపాల్, ఆగస్టు 16: ఇక్కడకు 25 మైళ్ళ దూరంలో వున్న సెహోర్‌లో ఇంకా భూమి అడపాదడపా కంపిస్తూ వున్నది. అయితే [illegible] ప్రజలు భయపడవక్కర్లేదనీ, ఖాళీ చేయవద్దనీ, ఇవి ప్రమాదకరమైన భూకంపమేమీ కాదనీ అధికారులు ప్రజలకు చెప్పుతున్నారు.

హీరాకుడ్‌లో అక్రమ పద్దులు

చర్య తీసుకోవాలని నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 16: లోపభూయిష్ఠమైన 740 వేలు ఖర్చు కౌగల పనులు దామోదరలోయ సంస్థ అమలు జరిపినందుకు విమర్శిస్తూ ఇందుకు కారణమైన అధికారులపై చర్య తీసుకోవాలని పద్దుల పరిశీలక సంఘం తమ 18 వ నివేదికలో తెలిపింది. సంఘ అధ్యక్షుడు శ్రీ. బి. గాంధీ యీ నివేదికను నేడు లోక్ సభకు సమర్పించారు. లోపభూయిష్ఠమైన పనులు జరిపించినందుకు అనర్హత వేయకపోవడం లేదని కూడా నివేదికలో తమ అభిప్రాయం వెల్లడించారు.

ఇటుకలు తయారుచేయించడం, సరఫరా చేయించడం, బ్యాంకు తీసుకున్న ఒక ఉద్యోగి సరియైన లెక్కలు చూపనందుకు ఏమి చర్య తీసుకున్నారో తెలపాలని వీరు కోరారు.

ప్రాజెక్టు మూలంగా భూములు స్థలాలు పోగొట్టుకున్న వారికి భవనాలు నిర్మించి యివ్వడానికి రు 18 లక్షలు ఖర్చయినా వాటిని తిరిగి ఇంతవరకు అక్రమించుకోనందుకు విచారం వెలిబుచ్చారు.

పెట్రోలు అన్వేషణ

ఉన్నతాధికార సంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 16: దేశంలో పెట్రోలు దొరికే ప్రాంతాల అన్వేషణ, దమురు తీయడం, శుద్ధి చేయడం, యీ పనులు నిర్వర్తించేందుకు ఉన్న తాధికార సంఘాన్ని భారతప్రభుత్వం నియమించింది. ఇందులో శ్రీ ఎ. యన్. ఘోష్, శ్రీ జి. యస్. మీనన్, సభ్యులు, కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవియా అధ్యక్షుడు. డెహ్రాడూన్ వద్ద యీ సంఘ కార్యాలయం వుంటుంది. కేంద్రప్రభుత్వానికి యీ సంఘం సలహానివ్వడమే గాక, దమురు సంస్థలతో ఒప్పందాలు అమలుజరిపిస్తుంది. దమురు ఉత్పత్తి, వివరాలు, వివరాలను ప్రచురిస్తూవుంటుంది.

సహకార శిక్షణ అభ్యర్థుల సంఘం

తిరుపతి, ఆగస్టు 13: కేంద్ర సహకార శిక్షణాలయంలో శిక్షణపొందే అభ్యర్థుల సంఘానికి సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం నిన్న ప్రారంభోత్సవం చేశారు. సభకు తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ ఉద్యోగి శ్రీ వి. అన్నారావు అధ్యక్షత వహించారు. సహకార శిక్షణాలయం ప్రధానాధ్యాపకుడు శ్రీ జి. వెంకటేశయ్య సభికులకు స్వాగతం చెప్పారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు కూడా సభకు వచ్చారు. ఇక్కడ నేర్చుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి వినియోగించమని అభ్యర్థులకు శ్రీ చంద్రశేఖరం సలహా చెప్పారు. ఆ తరువాత వినోద ప్రదర్శన జరిగింది.

ఆహారపు నిల్వలకు కృషి

భారత ప్రభుత్వపు కేటాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: అవసరసమయాలలో నిరుదలచేయడానికి వీలుగా ఆహారధాన్యాలను కొనుగోలు చేసి నిల్వచేసేందుకు రూ 80 కోట్ల 80 లక్షలను భారతప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గ్రాంటుకు సంబంధించిన సప్లిమెంటరీ డిమాండ్లను లోక్ సభకు నేడు రెవిన్యూ పౌరవ్యయ మంత్రి శ్రీ యం. సి. పాలనివేదించారు. ధరలు కొంచెం తగ్గు ముఖం పట్టేంచేందుకు ప్రస్తుత సంవత్సరంలో 1765900 టన్నుల గోధుమ, 7 లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. నవంబరులో సమితి విద్యా, శాస్త్రీయ, వైజ్ఞానిక సంఘ సమావేశం జరపడానికి ఆశోక్ హోటల్స్‌ను నిర్మించేబాధ్యతి యావత్తు ప్రభుత్వమే తీసుకోదలచినట్లు సప్లిమెంటరీ డిమాండ్ల వలన విశదమౌతున్నది. ఇంతవరకు ఒక సంస్థ దీనిని నిర్మిస్తున్నది.

ఈ ఏడాది బర్మా ప్రభుత్వానికి రు 20 కోట్ల ఋణం యిచ్చేందుకు రు 5 కోట్లు ముందు కేటాయించే అంశం కూడా వీటిలో ఉన్నది. 1956-57 బడ్జెట్‌లో రూ 15 కోట్లు యిదివరకే కేటాయించారు. గత సంవత్సరం ఆక్టోబరులో బర్మా ప్రభుత్వంతో ఈ ఋణం విషయమై భారతి ప్రభుత్వం ఒప్పందం చేసుకుని ఉన్నది.

భారతి అంగోనా దీవులమధ్య నడిపేందుకు ఒక నీమరు కొనుగోలుకు రు 35 లక్షలు, వెదరన్ షిప్పింగ్ సంస్థలో (త్వరలో ఏర్పాటు కొనున్నది) పెట్టుబడికి రూ 25 కోట్లు, ఆశోక్ హోటల్స్‌కు ఋణం క్రింద రూ 25 లక్షలు యివ్వాలని కూడా సప్లిమెంటరీ డిమాండ్లలో ఉదహరించారు.

మొత్తం సప్లిమెంటరీ డిమాండు అన్నీ కలుపుకుని రూ 89 కోట్ల 65 లక్షల వరకు ఉన్నవి.

వ్యవసాయ క్రయవిక్రయాలు

పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: వ్యవసాయ మార్కెటింగులో పోస్టు-గ్రాడ్యుయేట్ శిక్షణయిచ్చే తరగతులకు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ నేడు ప్రారంభించారు. ఈ కోర్సును భారతీయ వ్యవసాయ పరిశోధన సమితి ఏర్పాటు చేసింది.

మార్కెటింగు పనికొఱకు, గిడ్డంగుల ఏర్పాటుకు ద్వితీయ ప్రణాళికలో రు. 6 కోట్లు కేటాయించడం చూసే వ్యవసాయ మార్కెటింగుకు ఎంత ఎక్కువ ప్రాముఖ్యమిస్తున్నదీ గమనించాలని శ్రీ దేశ్‌ముఖ్ కోరారు. జాతీయ సహకార అభివృద్ధిసంస్థ ఏర్పాటుకు వివిధరాష్ట్రాలు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు కూడా చెప్పారు.

గ్రామీణ పరపతిసౌకర్యాల విచారణ సంఘ సిఫార్సులు ప్రాతిపదికగా రూపొందించిన మార్కెటింగు కార్యక్రమాలు మంత్రి వివరించారు. దేశంలో 1800 సహకార మార్కెటింగు సంఘాలు, 850 గిడ్డంగులు, 1000 క్రమబద్ధంచేసినమార్కెట్లు వుండాలని యీ కార్యక్రమాలు నిర్దేశిస్తున్నట్లు చెప్పారు.

కర్నూలు, ఆగస్టు 16: శ్రీ బి. రత్నసభాపతి చేసిన ప్రతిపాదనపై ఆంధ్ర శాసనసభ శ్రీ పి. వి. ఆర్. గజపతిరాజు, శ్రీమతి కుసుం గజపతిరాజులకు ఈ సమావేశం సమాప్తమయ్యే వరకూ సెలవు మంజూరుచేసింది.

సింగరేని కార్మికుల తగాదా పరిష్కారం

భత్యాలు ఇవ్వడానికి సమ్మతి

కొత్తగూడెం, ఆగస్టు 16: సింగరేని బొగ్గు గనులలో, తొట్లకు బొగ్గునింపే 1600 మంది కార్మికులకు, యజమానులకు సంభవించిన తగాదా నిన్న పరిష్కార మైంది. వారి శ్రమికి తగాదాల న్యాయస్థానం యిచ్చిన తీర్పు పట్ల అసమ్మతి సూచకంగా, యీ కార్మికులు క్రిందటివారం జీతాలు తీసుకొన నిరాకరించి సమ్మెచేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇతర భత్యాలతోపాటు, 1½ రెట్లు అదనంగా కరువు భత్యం యివ్వడానికి ఎక్కువ పనికి ప్రోత్సాహం కలిగించే బోనసు యివ్వడానికి, బొగ్గు తొట్టెను లాగుటకు, బొగ్గు యెత్తిపోయడానికి యిచ్చే భత్యంపై కరవు భత్యం యివ్వడానికి యాజమాన్యం అంగీకరించినట్లు తెలిసింది. ఇవన్నీ, 1956 వ 26 నుంచి యిస్తారు కనుక మొదటికి, బొగ్గు తట్టల మేనేజర్లు, ఎక్కడికక్కడ, యెంతో భత్యం ఇవ్వడం సముచితమా నిర్ణయించారు.

23 వరకూ శాసన సభ సమావేశం

కర్నూలు, ఆగస్టు 16: ప్రస్తుత శాసనసభ సమావేశం ఈ నెల 22 లేక 23 వరకు జరుగవచ్చునని బహుశా సభా నాయకులు సమావేశ మవుతుందని సభా నాయకుడు శ్రీ గోపాలరెడ్డి యివాళ శాసన సభలో శ్రీ పి. నరసింహప్పారావు అడుగగా చెప్పారు.

నిత్యజీవితానికి ఊహాజగత్తుకు దూరం లేదు

సమన్వయ విధానం సారస్వతంలో ప్రతిబింబించాలి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 15: "నిత్యజీవితం ఎంతో ప్రధానం అయినదో, ఊహాజగత్తు కూడా అంతే ప్రధానం. మానవుడు తన లౌకిక బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఊహాశక్తి ఉపయోగించి జీవితానికి ఒక మార్గం నిర్ధరించుకుని, గమ్యం నిర్ణయించుకుని, దానికి జీవితం మలుపు కొనవలసి ఉన్నది" అని ఆంధ్రప్రభుత్వ ప్రచారశాఖ అధిపతి శ్రీ త్రిపురనేని గోపీచంద్ గత నాయంకాలం ఆంధ్ర సచివాలయ సంఘం ఏర్పాటు చేసిన సాహిత్య గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు. శ్రీ జి. జోసెఫ్ కవి ఆంధ్ర సారస్వతంలో సమన్వయ అనుభవాలు, వివరించారు.

శ్రీ ఎ. సుబ్బారావు ప్రార్థనతో గోష్ఠి ప్రారంభమైనది. సచివాలయ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. బుచ్చిరాజు స్వాగతం చెప్పారు.

శ్రీ గోపీచంద్ ఇలా చెప్పారు: "స్థూలంగా పరికించితే రెండు జగత్తులు గోచరిస్తవి. ఒకటి వాస్తవిక జగత్తు రెండవది ఊహాజగత్తు నిజానికి ఈ భేదం లేదు. ఈ భేదం సౌకర్యంకోసం కల్పించుకున్నది. మన ఊహలు కూడా నిత్యజీవితంలోనుంచే వస్తున్నవి. సామాన్యంగా మనం ఊహా జగత్తును విస్మరించి, జీవితానికి కావలసిన సరకులు సమకూర్చుకోవడంతో నే మన జీవితాలు సరిపెట్టుకుంటున్నాము. జీవితానికి ఒక ఆదర్శం స్థిరం చేసుకోనకుండా, జీవితానికి ఒక పద్ధతి నిరయించుకోనకుండా జీవించడం ప్రకృతికి దాసులు కావడమే. ఈ పరిస్థితిలోనుంచి బయటపడడానికి ఊహాశక్తి ఉపకరిస్తుంది. ఊహాశక్తితో మనకు ఉన్న మార్గాలలో ఏది మంచిది అనేది తెలుసుకుని, గమ్యం నిర్ణయించుకుని, దానికి జీవితం మలుపు కొనడం సాధ్యం.

"పరిస్థితులు బట్టి ఏది మంచిది, ఏది చెడు అనేది నిరయించడం జరుగుతూ ఉంటుంది. మనిషికి వెలుగు చూపేది ఊహా జగత్తు. కనుక నే మనం కవులను గొప్పగా పొగడుకుంటాము; ఊహా జగత్తులోనూ ఒక అపాయం ఉన్నది. ఊహాశక్తితో జీవితానికి ఒక మార్గంనిర్ణయించుకుని, అది కేవలం సాధనం అన్నది విస్మరించి, దానికి దాసులు కావడంఊహా దాస్యంలో చిక్కుకొనడం అవుతుంది. కనుక, ఈ రెండు జగత్తులను సమన్వయం చేసుకొనవలసి ఉన్నది."

మానవ జీవిత ప్రగతిపై ఊహాశక్తికి కల అపారమైన ప్రభావంగురించి ముచ్చటిస్తూ శ్రీ గోపీచంద్ ఇలా అన్నారు:

"సామాన్యంగా ఊహాశక్తి కలిగిన వారి సమస్యలు సామాన్య మానవుల సమస్యలు కాకపోవచ్చు. కాని, మహారచయితల దృష్టి మానవులు అందరి మీదికి ప్రసరిస్తుంది ఒకప్పుడు మానవుని పురోభివృద్ధికి దారితీసిన ఊహలు మరొకప్పుడు దానికి ఆటంకం అవుతవి. అది వాటిని ఆధారంచేసుకుని ఉపయోగించుకు సేవారిచేతులలో ఉన్నది.

"సారస్వతంలో చాలా మార్పు వచ్చినది. విద్యావంతులు అయిన కొలది మందికిగాను ఒక నాడు రచన ఉద్దేశించారు. ఈ నాడు మామూలు ప్రజలకు తెలిసేటట్టు వ్రాస్తున్నారు. మామూలు ప్రజల భాషలో వ్రాస్తున్నారు. ఈ యుగంలో రచనలు మరీ స్వభావవిరుద్ధంగా ఉంటున్నవి. సమస్యలు చిత్రించి, వాటి పరిష్కారమార్గం ప్రజలకే విడిచిపెట్టవలసి ఉన్నది. ప్రజలను కలవరపెట్టే సమస్యలు చిత్రించాలనే భావంకూడా ఈ నాడు ప్రబలం అయినది.

"ప్రపంచంలో దేనిలోనూ మంచి కాని, చెడుకాని పరిపూర్ణంగా ఉండదు. ఏదైనా ఒకటి ప్రస్ఫుటంగా ఉన్నప్పుడు అది మంచిఅనికాని, చెడు అని కాని చెప్పకుంటాము.

"తేలికగా వ్రాయడం ఈ యుగలక్షణం అని చెప్పాను. దానిలోనూ ఒక అపాయం ఉన్నది. ఏ రసానికి, ఏ ఘట్టానికి, ఏ సందర్భానికి తగిన భాష దానికి ఉపయోగించవలసి ఉన్నది. పదగాంభీర్యం అవసరంకాని చోటులేదు కాగు. అలాగే పరిశీలన పేలవత్వానికి దారితీయరాదు. ఈ రెంటిని సమన్వయ పరచగలిగిన సమగ్రదృష్టి రచయితకు అవశ్యకం. మనిషికి, మనిషికి మధ్య ఏ నెపం మీద కాని గోడ ఉండరాదు. మనకు ఉన్న సంస్కారం కూడా ఆ నేపథ్యంలో నుంచి ఏకతా సాధించడానికి తగినట్టిది."

శ్రీ జోసెఫ్ కవిని సభ్యులకు పరిచయంచేస్తూ, శ్రీ జోసెఫ్ "నల్లరాయిలోనుంచి పగిలివచ్చిన మొక్క"అని శ్రీ గోపీచంద్ అన్నారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు: "సంఘంలో అల్లుడుగుడు ఉన్న వర్గం పట్ల సానుభూతితో రచనలు సాగించి, వారి సమస్యలు చిత్రించడమే కాక, వాటి పరిష్కారానికి ఉన్న మార్గాలు అన్నీ చూపిన ఉన్నవలత్మ్నవారాయణగారివంటి రచయితలు ఉన్నారు. కాని శ్రీ జోసెఫ్ ఆ వర్గంలో నే పుట్టినవాడు. పాసు భూతి జనించే విధంగా వారి సమస్యలు గురించి వ్రాశారు. ద్వేషంలేదు. ఆయనలో ఆర్ద్రతేతి శేషం. అదే ఆయన విశిష్టత. ఆయన జీవితం చూచితే, మానవుడు పరిస్థితులకు బానిసకాడు, మానవశక్తి పరిస్థితులకు అతీతమైందని స్పష్టంఅవుతుంది."

శ్రీ జోసెఫ్ తమకు ఉద్యోగం కలిగించిన రచనలు గురించి చెప్పారు. "దీపకమంటే మట్టికాదు"ని ప్రబోధించినవాడు ఉన్నాడు. ఈ నాడు జగత్తు మట్టిగానే కనుపిస్తున్నదని ఆయన అన్నారు. "స్వతంత్ర బీజాలు హరిజనులకు సహితం ఉత్తేజం కలిగించినవి. ఈ నాడు మేము సమాత్వం సాధించడానికి కృషిచేస్తున్నాము. దక్షిణంలో హరిజనులకొక ఎన్నో ఇతరకులాలు ఉన్నవి. ఉత్తరంలో అన్నికులాలు లేవు. కాని హరిజనులు మాత్రం ఉన్నారు. హరిజనుడు అన్నికులాలకన్న ప్రాచీనుడు. మాకన్న ముందుకు పోయిన ఇతరకులాలు మాజాతిని ఉద్ధరించడానికి పూనుకుని కృషి చేయగలరని ఆశిస్తున్నాను. హరిజనులకు భూమి సహితంలేదు. భారతప్రభుత్వం ఈ కొరత తీర్చాలని కోరుతున్నాను," అని శ్రీ జోసెఫ్ అన్నారు.

శ్రీ జోసెఫ్ కవి ఇంకా ఇలా చెప్పారు: "కవులు లోకమునకు ఆదర్శపురుషులు. 'కవులుత్పులుఅయిన నేల నాగరికమైన నేల.' కవిత్వం రెండువిధములు అన్నారు. ఒకటి ప్రాచీనము, రెండవది ఆధునికము. ఈనాడు చదువు తగ్గినది. కవుల గౌరవం తగ్గినది, 'కవి అయి పుట్టుటకంటె కాకికాబడుం మేలు.' జగత్తు వాలుక కవికలం అయినా కవి పరిస్థితి అధ్వాన్నం కావడం శోచనీయం భాషాభివృద్ధికి రాష్ట్రంలో అందరు తోడ్పడాలని నా విజ్ఞప్తి."

శ్రీ జోసెఫ్ తాను రచించిన 'కన్నీటి కబురు' కావ్యంలోనుంచి కొన్ని పద్యాలు చదివి వినిపించారు.

శ్రీ ఎస్. బుచ్చిరాజు వందనసమర్పణచేశారు.

అందరికీ సమంగా ఓట్లు

తాడిపత్రి పురపాలక సంఘ ప్రత్యేకత

తాడిపత్రి, ఆగస్టు 11: పురపాలక సంఘ ఉపాధ్యక్ష పదవికి, ఉద్యోగ నియామక సంఘానికి, కంట్రాక్టుసంఘానికి జరిగిన పోర్వయ ఎన్నికలలో పోటీదారులకు సమానంగా ఓట్లు వచ్చాయి. మూడు సందర్భాలలోను లాటరీ పద్ధతిన ఎన్నికలు జరపవలసి వచ్చింది.

ఉపాధ్యక్ష పదవికి పోటీచేసిన శ్రీ వంకదారి నరసింహులుశెట్టి, శ్రీ జానపాటి వెంకట్రామయ్యలకు, ఉద్యోగ నియామక సంఘం సభ్యత్వానికి పోటీ చేసిన శ్రీ జి. శ్రీనివాసరావు శ్రీ గూడా నాగిరెడ్డిలకు, కంట్రాక్టు సంఘ సభ్యత్వానికి పోటీచేసిన శ్రీ బొల్లు లక్ష్మన్న శ్రీ గూడా నాగిరెడ్డిలకు సమానంగా ఓట్లు వచ్చాయి. మూడింటిలోను చీట్లు తీసే పద్ధతి అవలంబించారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ వంకదారి నరసింహులుశెట్టి, ఉద్యోగ నియామక సంఘానికి శ్రీ జి. శ్రీనివాసరావు, కంట్రాక్టు సంఘానికి శ్రీ గూడా నాగిరెడ్డి ఎన్నికైనారు. (స్వ. వి.)

అమెరికా న్యాయవార్త రాక

బొంబాయి, ఆగస్టు 16: అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎరల్ వారెన్ సతీసమేతంగా నేడు జ్యూరిచ్ నుంచి వచ్చారు. మన దేశంలో వీరు 17 రోజుల పాటు వుంటారు.

భారతి ప్రభుత్వ ఆహ్వానం అందగానే తాము సంతోషంతో అంగీకరించామనీ, ఇక్కడకు రావడం, యీ దేశం చూడటం తమ భాగ్యమనీ శ్రీ వారెన్ విలేఖరులతో చెప్పారు. భారతి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను సుస్థిరం చేసేందుకు జరుగుతున్న కృషిని అమెరికన్ ప్రజలు అభినందిస్తున్నారని శ్రీ వారెన్ తెలియజేశారు. ఉభయ దేశాల రాజ్యాంగాల సన్నిహితత్వాన్ని ప్రస్తావించారు.

జమీలు రద్దు అయినతర్వాత వివిధ రంగాల్లో తరతమాలు

వ్యవసాయాన్ని వదులుకునే ప్రమాదం

కర్నూలు, ఆగస్టు 17: "జమీలు రద్దు అయినతరువాత వ్యవసాయ రంగంలోకంటే పరిశ్రమలు: వాణిజ్యరంగాలలో ఆర్థిక తారతమ్య తేడాలు ఎక్కువైనట్లు కనిపిస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో మిగతా రంగాలన్నింటినీ వదలివేసి వ్యవసాయ రంగంలో మాత్రమే గరిష్ఠాదాయ పరిమితిని నిర్ణయిస్తే ఇతోధిక్షేత్రం ఉత్పాదనా సాధనాలతో వ్యవసాయం సాగించడం మానివేయడమే కాక, ఇప్పుడు వ్యవసాయంలో బాగా పనిచేస్తున్నవారు దాన్ని వదలివేసి ఇతర రంగాలలో ఇంతకంటే ప్రయోజనకరమైన వృత్తులకుదిగి వాటిలో ఇప్పటికే కనిపిస్తున్న ఆర్థిక తారతమ్య తేడాలు ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం ఉన్నది."అని ఆంధ్ర ప్రభుత్వం ప్రచురించిన ఒక కరపత్రంలో ఉన్నది.

భూసంస్కరణలపేర వ్యవసాయ వ్యవసాయేతర ఆర్థికవ్యవస్థలలో ఏర్పడే అసమానత్వాలను ఊహించి రచించిన కరపత్రంలో చాలాభాగం నిన్న నే ప్రకటించాము. ఇది మిగిలినభాగం.

"ఈ విధంగా ఒక్కొక్క సంపాదనకు ఒక్కొక్క విధంగా గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడం సమంజసం కాదని రాష్ట్రప్రభుత్వం సూచించింది. వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం మొదలైన సంపాదనలన్నింటికి ఒకే విధంగా గరిష్ఠ ఆదాయ పరిమితిని నిర్ణయించడం అవసరమనీ, భారతీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావడానికి ఇవన్నీ అవసరమే కనుక అన్నింటికీ ఒకేరకం గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలనీ రాష్ట్రప్రభుత్వం సూచించింది. ఆదాయాలన్నింటికీ సరిగ్గా గరిష్ఠపరిమితిని నిర్ణయించే ఉద్దేశం రెండవ పంచవర్ష ప్రణాళిక తుది స్వరూపాన్ని బట్టి విశదమైంది."

ఊహామీ ఆదాయానికి మాత్రమే పరిమితి!

"ఇతర రకాల ఆదాయాలపై పరిమితేమీ లేకపోగా వ్యవసాయాదాయానికుమాత్రం గరిష్ఠ పరిమితి అవసరమని ప్రణాళికల నిర్ణాయక సంఘం సిఫార్సులు తాత్పర్యం."

"ఈ విధంగా ఒక్క వ్యవసాయాదాయాలకు మాత్రమే పరిమితి ఎందుకు నిర్ణయించాలో వివరించలేదు. న్యాయంగా ఆదాయాలకు గరిష్ఠ పరిమితిని నిరయించాలంటే అన్నిరకాల ఆదాయాలకూ ఒకేసారి, ఒకే విధంగా గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం అవసరం. ఇట్లా చెయ్యడం సాధ్యంకాక ఏదో ఒక చోటనుంచి పని ప్రారంభించడమే ఉద్దేశమైతే తారతమ్య తేడాలు అత్యధికంగా కనిపించే ఆర్థికరంగంలో ఈపని మొదట ప్రారంభించడం అవసరం. మిగతా రంగాలలోకంటే వ్యవసాయంలోమాత్రమే ఆర్థిక తారతమ్య తేడాలు ఎక్కువగా ఉన్నవనడానికి తగు కారణాలు కనిపించవు."

"కేంద్రప్రభుత్వ సివిల్ ఉద్యోగుల వేతనాలకు గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించాలనే ప్రతిపాదన వస్తువ్యతిరేకించుతూ సోషలిజమ్ అంటే "పేదరికానికి పంతాకదికి" కాదు అని రాజ్యసభలో ప్రధాని ఇటీవలచెప్పిన మాటలను ఈ సందర్భంలో గమనించాలి. భూవసతుల గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించే సమస్యను కూడా ప్రధాని సూచించిన వైఖరిలోనే పరిశీలించడం న్యాయంగా కనిపిస్తుంది."

"వ్యవసాయం ఇంకా బాగా జరగడానికీ, సమాజంలో అందరికీ న్యాయం ఇప్పటికంటే బాగా లభించడానికి సాధనంగానూ భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడం అవసరమని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించిన భూమి సంస్కరణల సంఘం అభిప్రాయ మిచ్చారు. భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడంలోగల సంగతి సందర్భాలను పరిశీలించి ఒకరకంగా సుఖంగా బ్రతికడానికి అభ్యున్నతివాంఛే వ్యవసాయదారునికి సరిపోయే ఆదాయం వచ్చే భూమిని గరిష్ఠ భూవసతిగా ప్రమాణంగా నిర్ణయించాలని అన్నారు."

ఎక్కడ నిర్ణయించాలి!

వీటన్నింటినీ బట్టి ఎంత భూవసతి గరిష్ఠ ప్రమాణంగా నిరయించాలన్న ప్రశ్న వస్తుంది. అయిదుగురికి మించని కుటుంబానికి రు 3,600, అంతకంటే పెద్ద కుటుంబాలకు రు 7200 సాలుసరి ఆదాయ మిచ్చే చూమిని గరిష్ఠ భూవసతిగా నిర్ణయించాలని ప్రణాళికల నిర్ణాయక సంఘం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులు చాలా విమర్శలకు గురి అయినట్లు కనిపిస్తుంది.

"పార్లమెంటులో ప్రవేశపెట్టిన రెండవ పంచవర్ష ప్రణాళిక తుది స్వరూపంలో భూవసతి గరిష్ఠ ప్రమాణం నిర్ణయం సందర్భంలో ఆదాయం (డబ్బు సంగతి ప్రస్తావించలేదు, కుటుంబ భూవసతులను భూవసతి గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించాలని అన్నారు. మరి "కుటుంబ భూవసతి" అంటే ఏమిటో ప్రణాళికల నిర్ణాయక సంఘం చెప్పలేదు. (1) వ్యవసాయానికి లాయకీ అయినంతభూమి, (2) కనీసం కొంత ఆదాయం ఇచ్చేటంత భూమిని ఈ భూవసతి ప్రమాణంగా తీసుకోమని ప్రణాళికలనిర్ణాయక సంఘం సూచించింది. ఆ యా ప్రాంతాలలోని భూసారం. నీటిపారుదల సౌకర్యాలవంటి వాటిని దృష్టిలో పెట్టుకుని కుటుంబ భూవసతి ప్రమాణంగా నిరయించమని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. వ్యక్తి భూవసతి కాకుండా కుటుంబ భూవసతికి గరిష్ఠ భూవసతి ప్రమాణాన్ని నిర్ణయించే సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయానికి వదలివేశారు."

భారత అభివృద్ధి లక్ష్యాలలో అత్యాశ!

ప్రపంచ బ్యాంకు భావం

అభివృద్ధి కార్యక్రమాలు

గూడూరు తాలూకాలో ప్రస్తుతం ఆరంభించరు

కర్నూలు, ఆగస్టు 16: జాతీయ అభివృద్ధి విస్తరణ కేంద్రాలను, ప్రస్తుతం గూడూరు తాలూకాలో ప్రారంభించే అలోచన లేదని, ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, సమాజ వికాస పరిపాలనా వ్యవస్థ, ఆదనంగా మరికొన్ని కేంద్రాలను మంజూరు చేసేటప్పుడు, యీ విషయం ఆలోచించవచ్చునని ప్రణాళికామంత్రి శ్రీ కళా వెంకటరావు, శాసనసభలో పి. గోపాలకృష్ణారెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

హరిజనులకు ఇండ్ల స్థలాలు

సత్తెనపల్లి తాలూకా పొనుసుపాడు గ్రామంలో, హరిజనులు ఇళ్ళ స్థలాల కోసం పంపుకొన్న దరఖాస్తులు చేరాయని యిళ్ళ స్థలాలు ఎక్కడ నిర్ణయ

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధాని శ్రీ నెహ్రూ రాజఘాట్ (గాంధీజీ సమాధి)పై పూలగుచ్ఛాలను ఉంచి భక్తిశ్రద్ధలతో ఘటించారు. వెనక శ్రీ నెహ్రూ మనుమళ్లు రాజీవ్, సంజయ్, కూతురు శ్రీమతి ఇందిరాగాంధీ.

నీటితీర్వ హెచ్చింపు

భూమిశిస్తుప్రమాణీకరణం

కర్నూలు, ఆగస్టు 15: నీటి తీర్వ హెచ్చింపుడానికి సంకల్పించినబిల్లును [illegible] ప్రమాణీకరించడానికి [illegible] చేసిన బిల్లును, ఆంధ్రప్రభుత్వం అసాధారణ గెజెట్‌లో ప్రకటిం[illegible]

[illegible] ప్రభుత్వ జలధారాల నుండి నీరు [illegible] మెట్టభూముల నీటితీర్వను [illegible] 0-4.0 చొప్పున, మాగాణి [illegible] నీటితీర్వను రూ 1 కి 0-3.0 [illegible] వసూలు చేయాలని, మొదటి [illegible]

[illegible] ప్రమాణీకరణమైన [illegible] రెండవ బిల్లు [illegible] ప్రకటించింది-సం.]

[illegible] బిల్లు

[illegible] ఆంధ్ర [illegible] పరిగణించి, అన్ని [illegible] పెరిగినందున, నీటి [illegible] ఖర్చులు, నిర్వహణ [illegible] పెరిగాయి. ఈ నీటి [illegible] ఆదాయంతన్నా, మరమ్మతులు ఎక్కువ [illegible] నీటివనరులపై రాబడి [illegible] ఈ లోటు [illegible] పూడ్చుకొనడానికి, [illegible] నీటితీర్వ, మాగాణిశిస్తు [illegible] నీటితీర్వ పెంచడం అవసరం. [illegible] మెట్టభూముల నీటితీర్వను [illegible] అవగా రూ 1 కి 0-4.0 [illegible] పెంచుతూ 1865 సంవత్సరం [illegible] గెజెట్ ప్రకారం అవసర [illegible] జారీ చేయాలని [illegible] నిశ్చయించింది. [illegible] భూములవిషయంలో, [illegible] తీర్వ మొత్తం శిస్తులో నూటికి [illegible] ఉంటుందని అంచనా. [illegible] భూముల నీటి తీర్వ హెచ్చింపు (రూ 1 కి 0-4-0) తగిన దామాషా [illegible] మాగాణి శిస్తును రూ 1 కి [illegible] చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ హెచ్చింపు 1956 ఫసలీ నుండి వసూలు చేయడం మొదలు [illegible]

[illegible] ఆయకట్టులు, ఊటవాగులు, చెరువులు [illegible] జలధారం క్రింద సాగయ్యే [illegible] నీటి తీర్వ హెచ్చింపు [illegible]

ఈ బిల్లు రాష్ట్ర మంతటికీ వర్తిస్తుంది. ఇది తక్షణం అమలులోకి వస్తుంది.

ఆంధ్రరాష్ట్రంలో, ప్రభుత్వ జలధారం క్రింద సాగయ్యే మాగాణి భూమిపై శిస్తు, సూటి కి 18 3/4 రూపాయలు (రూ 1 కి 0-3-0) చొప్పున 1956 ఫసలీ నుంచి అధనంగా వసూలు చేయబడుతుంది. ఇక్కడ ప్రభుత్వ జలధారములలో - బావి, ఊటకాల్వ, [illegible] నుండి భరవలేని చెరువు - చేరువు. [illegible] పై వివరించిన విధి మినహా - [illegible] ప్రభుత్వ జలధారా లేమిటో [illegible] జిల్లాకలెక్టరు జారీచేస్తారు.

ఈ చట్టం ప్రకారం విధించబడే [illegible] శిస్తును, భూమి శిస్తుగా పరిగణించి వసూలు చేయడమౌతుంది.

[illegible] చట్టం ప్రయోజనాలన్నింటికీ [illegible] కొన్నింటినిగాని, చేరవేటికి ముఖ్యంగా ప్రభుత్వ జలధారాలు, వాటి ఆయకట్టులు-ముఖ్యం [illegible] జిల్లాలో జలధారం, మరో [illegible] ఆయకట్టు ఉన్న సందర్భాల [illegible] ప్రభుత్వం అవసరమైన నిబంధనలు [illegible]

[illegible] గెజెట్‌లో ప్రకటించి [illegible] యీ చట్టంలో [illegible] ప్రమాణీ అవుతాయి. ఈ నిబంధనలు [illegible] లో ప్రకటించిన తరువాత త్వరలో, శాసనసభలో ప్రతిపాదించడమూ జరుగుతుంది. 15 రోజులలోగా శాసనసభ, ఆ నిబంధనలలో అవసరమైన మార్పులు చేయవచ్చు.

భూమిశిస్తు ప్రమాణీకరణ బిల్లు

ఈ బిల్లు ఆశయాలు, ఉద్దేశ్యాలు యీ విధంగా ఉన్నవి.

"రాష్ట్రంలో, ఆయా జిల్లాలలో రీసెటిల్మెంటు. ఒకసారిగా జరగలేదు. పరిణామక్రమేపీ పెరగడంవలన, కొత్తగా రీసెటిల్మెంటు చేయవలసిన జిల్లాలలో, శిస్తు నిర్ణయించవలసి వచ్చినప్పుడు, అంతకు పూర్వం శిస్తు నిర్ణయింపబడిన జిల్లాలకంటె, ఎక్కువ సదుపాయపు రేట్లు నిర్ణయించవలసింది. అందువల్ల, భూమి శిస్తు, అన్ని జిల్లాలలో ఒకరకంగా లేదు. ఈ రేట్లు పరిశీలించి మన రాష్ట్రంలో జిల్లాలను మూడు వర్గాలుగా విభజించవచ్చు.

(ఎ) 1910 కి పూర్వం రీసెటిల్మెంటు అయిన జిల్లాలు - వీటి మినహాయింపు రేట్లు 100-150 మధ్య ఉన్నవి.

(బి) 1910 - 20 సంవత్సరాల మధ్య రీసెటిల్మెంటు అయిన జిల్లాలు - వీటి మినహాయింపు రేట్లు 150-200 మధ్య ఉన్నవి.

(సి) 1920 తర్వాత రీసెటిల్మెంటు అయిన జిల్లాలు - వీటి మినహాయింపు రేట్లు 200-250 మధ్య ఉన్నవి. వివిధ జిల్లాలలో భూమి శిస్తులోని తారతమ్యాలను తొలగించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించాలని ఉద్దేశ్యంతో (సి) తరగతి జిల్లాలలో యిప్పటున్న శిస్తు రేట్లను, అన్ని జిల్లాలలోనూ అనులరించి భూమిశిస్తును (ఎ) గ్రూపు జిల్లాలలో రూ 1 కి 0.2 0, (బి) గ్రూపు జిల్లాలలో రూ 1 కి 0-1 0 చొప్పున పెంచి, ఒక ప్రమాణానికి తేవాలని ప్రభుత్వం సంకల్పించింది. మెట్టభూములు అయితే శిస్తు మొత్తము పెనా, మాగాణి భూములైనచో నీటి తీర్వ మినహాయించి భూమిశిస్తుపైనా యీ అదనపు శిస్తు విధింపబడుతుంది. లెఖ్ఖ కట్టేచో ఎ గ్రూపు జిల్లాలలో మాగాణి భూమి మొత్తం శిస్తుపై రూ 1 కి 0.0-6; (బి) గ్రూపు జిల్లాలలో రూ 1 కి 0.0.3 పెరుగుతుంది. (సి) గ్రూపు జిల్లాల శిస్తులో మార్పేమీ ఉండదు.

(ఎ) జిల్లాలు: అనంతపురం జిల్లా (కదిరి తాలూకా మాత్రం) చిత్తూరు జిల్లా (మదనపల్లి వాయిల్పాడు తాలూకాలు మాత్రమ)

కడపజిల్లా, గుంటూరుజిల్లా కర్నూలు జిల్లా (ఆదోని, ఆలూరు తాలూకాలు మినహా) నెల్లూరు జిల్లా, శ్రీకాకుళం జిల్లా (బొబ్బిలి చీపురపల్లి, పాలకొండ పార్వతీపురం పాతపట్నం సాలూరు తాలూకాలు మినహా)

(బి) గ్రూపుజిల్లాలు: చిత్తూరు జిల్లా (మదనపల్లి వాయిల్పాడు తాలూకాలు మినహా)

శ్రీకాకుళం జిల్లా - బొబ్బిలి, చీపురుపల్లి, పాలకొండ పార్వతీపురం, పాతపట్నం, సాలూరు తాలూకాలు విశాఖపట్నం జిల్లా.

(సి) గ్రూపుజిల్లా: కదిరితాలూకా మినహా మిగతా అనంతపురం జిల్లా కృష్ణా, గోదావరి, కర్నూలు జిల్లా ఆదోని ఆలూరు తాలూకాలు పడమటి గోదావరి జిల్లా.

ఈ హెచ్చింపు బడిన శిస్తు రేట్లు 1956 జులై 1 వ తారీఖు భుక్తీ ఫసలీ లగాయతూ వసూలు చేయడమౌతుంది.

(ఎ) గ్రూపుజిల్లాలో మెట్టభూమి శిస్తుపై రూ 1 కి 0 2.0 చొప్పున మాగాణి భూమిశిస్తుపై రూ 1 కి 0-0-6 చొప్పున.

(బి) గ్రూపు జిల్లాలో మెట్టభూములపై రూ 1 కి 0-1-0 చొప్పున మాగాణి భూములు శిస్తుపై రూ 1 కి 0-0.3 చొప్పున హెచ్చింపు వసూలు చేస్తారు.

ఈ చట్టం ప్రయోజనాలను నెరవేర్చడానికి ప్రభుత్వం అవసరమైన నిబంధనలు చేయవచ్చు. ఆ నిబంధనలను గెజెట్‌లో ప్రకటించి, సాధ్యమైనంత త్వరలో శాసనసభకు నివేదిస్తుంది. ఆ తరువాత 14 రోజులలో శాసన సభ అవసరమని తోచిన మార్పులు చేస్తుంది.

జెక్ సింహళ ఆర్థిక సహకారం

కొలంబో, ఆగస్టు 16: శ్రీలంక జెకస్లోవేకియా ప్రభుత్వాలు పరస్పర ఆర్థిక సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. నిపుణుల సలహాలు శీఘ్రగా సాకారాలు, ఉపకార వేతనాల మంజూరు, పరికరాల మార్పిడి మొదలయిన అంశాలన్నీ ఇందులో వున్నాయి.

సుహృద్భావపూర్వకంగా శ్రీలంకకు ఏమి చేస్తే బాగుంటుందో సూచనలు జెకస్లోవేకియా ఒహుకరించింది. శ్రీలంకకు సిమెంటు ఎంచిదార పరిశ్రమ చేసే రబ్బరు తేయాకు, జెకస్లోవేకియా కొనుగోలు చేస్తుంది.

బెంగాల్ బీహార్ ఎల్లల సర్దుబాటు

రక్షణ ప్రాముఖ్య వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: పశ్చిమ బెంగాలు, బీహారు సరిహద్దుల సర్దుబాటుపై నమిష్టి పరిశీలక సంఘం చేసిన సూచనలను మూజువాణిగా లోక్‌సభ ఆమోదించింది.

కేంద్రమంత్రి పండితపంత్ ఈ సంఘం సవరించిన విధంగా బీహారు బెంగాలు బిల్లును చర్చించవలసిందిగా కోరుతూ తెచ్చిన తీర్మానాన్ని సభ ఆమోదించడంవల్ల ఈ అరం ఏర్పడుతున్నది.

సభ్యులు చాలా సవరణలను ప్రతిపాదించారు.

ఇవ్వాళ చర్చలో ఒక అంశం నేలింది. బెంగాలువారు, బీహారువారు కూడా ఈ పరిశీలక సంఘం మార్పులతో సర్దుకుపోతున్నారు. బీహారువారు కొందరు తిమకు ఇంగులో అన్యాయం జరిగిందని వాదించారు.

కేంద్రమంత్రి తిమ సమాధానంలో ఈ బిల్లుతో బీహారు బెంగాలు తిగాదాలు శాశ్వతంగా తీరగలవని భావిస్తున్నామని, ఈ తిగాదాను ఇంతటితో ఆపివేసి, ముందు సంగతిని గూర్చి ఆలోచించుకోవడం మంచిదని తాను ఈ రెండు రాష్ట్రాలకు సలహా ఇస్తున్నానని అన్నారు.

ధన్‌బాద్, జెంషెడ్‌పూర్, రాంచీలను కలుపుతూ నడిపను ఏర్పాటు చేయడానికి ఎందుకు తాము అంగీకరించిందీ కూడా ఈ సందర్భంలో పండితపంత్ వివరించారు. "అందుకు మేము అంగీకరించాము ఇక్కడ ఇరవాణా విషయమైన ఇబ్బందులేమైనా ముందు ముందు వస్తే, వాటిని పానుభూతితో ఆలోచిస్తాము. ఈ మార్పువల్ల బీహారు కొంత కష్టం కలిగినట్లు నిజమే అందుకే పానుభూతి రూపిసానంటున్నాము. ప్రభుత్వం చేసే ఏర్పాట్లు అంతా సుఖపడాలని వుంటుందిగాని కష్టపడాలని వుండదు. అసలు కేళం రక్షణ దృష్ట్యా ఈ మార్పు అవసరం అవుతున్నది. ఎదో ఒక రాష్ట్రం సరిహద్దుల రక్షణ భాధ్యతను వహించడం మంచిదిగాని అనేక రాష్ట్రాల చేతుల్లో అది వుండకూడదు. ఇప్పుడు ఈ మార్పువల్ల పశ్చిమ బెంగాలుకు తూర్పు పాకిస్తాన్ సరిహద్దులతో సరాసరి సంబంధం ఏర్పడుతున్నది. బీహారుకు పోతున్నది. అట్లా ఏర్పడ్డం లోపమే ఈ మార్పు చేయవలసి వచ్చింది" అన్నారు.

చర్చలో శ్రీ జయపాల్ సింగ్, శ్రీ హేరేన్ ముఖర్జీ, బాబురాం నారాయణ్ సింగ్, శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, శ్రీ నాథన్ చంద్రకుప్తా, శ్రీ బిజహరి మహాతా, శ్రీ బి. పి. రుక్కు రుక్కు వాలా శ్రీ ఎన్. బి. గాడ్గిల్, శ్రీ యు ఎన్ బర్మాన్, పండిత్ భార్గవ, శ్రీ ఎస్. ఎన్. దాస్, డా॥ కృష్ణస్వామి పాల్గొన్నారు.

ముందు వేషధారణ ముఖ్యం

శ్రీ స్థానం అభిప్రాయం

పిఠాపురం, ఆగస్టు 11:— రంగస్థలంపై నటనకంటే ముందు వేషధారణకి ప్రాముఖ్యం ఇవ్వాలని శ్రీ స్థానం నరసింహారావు యీ నెల 7-వ గ్రామంలో తిమకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు. ఒక పాత్రి తిను వేషం చూసి స్త్రీ యనే భ్రమతో ఒక ఇల్లాలు తిమను పేరంటం పిలవడం, ఆమె చిన్నబుచ్చుకుంటుందేమోనని తాము పూరుకోవలసి రావడం జరిగిన సంఘటనకూడా ఒకటి చెప్పారు.

సన్మాన సభకు శ్రీ బొప్పిన చెంగ్రాయశెట్టి అధ్యక్షత వహించారు.

సభాధ్యక్షుడు మాట్లాడుతూ స్థానం వారి పట్ల విశేషాదరాభిమానాలు గల యువకులు గ్రామంలో వుండటంవల్ల ఈ సన్మానం జరుగుతోందన్నారు. స్థానంవారి స్త్రీ పాత్రాభినయ ప్రత్యేకత వివరించారు. శ్రీ మన్నె వారాయణ పట్ల పీఠాంబరాలు, సూటపడ్డ హార్లు స్థానంవారికి సమర్పించి సన్మానించారు. యువజన నాట్యమండలి, పంచాయతీబోర్డు, వేతాజీ యువజన సంఘం, సాయిబాబా నాట్యమండలి, సన్మానపత్రాలు సమర్పించాయి.

శ్రీ గిడుగు వెంకటసీతాపతి తాము కళాశాలలో చదివే రోజులలో స్థానం వారి నటన, నాటకాలు ప్రస్తావించారు. అభినయంలో మెలకువలు, చిట్కాలు తెలిపే గ్రంథాలు ఇంగ్లీషులో వున్నాయని, వాటిని చదివి అభినయరహస్యాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. తెలుగులో అటువంటి గ్రంథాలు లేవనీ, స్థానంవారి నటనపై లక్ష్యంగా తీసుకుని మనం ఇకమీద లక్షణం తీసుకోవలసి వుంటుందనీ అన్నారు. రంగస్థలనటులు కొందరు సినిమాలలో తమ అలవాట్లను మార్చుకోలేందువనే బళ్ళారి రాఘవలంటివారికి సినిమాలలో ప్రవేశం లభించలేక పోయిందన్నారు.

శ్రీ పందిరి మల్లికార్జునరావు శ్రీ తిమ్మావజ్జల కోటేశ్వరరావుయ్య మాట్లాడినతర్వాత శ్రీ బంగార వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తమకు స్థానం వారికి గల 35 సంవత్సరాల సహచర్యం వివరించారు. స్థానం వారి నాటక బృందంలోని సభ్యుల, సహకారం, క్రమశిక్షణ మరెక్కడా తాము చూడలేదన్నారు.

శ్రీ స్థానం సమాధానమిస్తూ తిమకు జరిగిన సన్మానంకంటే ముందు కేవలం సన్మానమన్నారు. రంగస్థలం మీద నటించే నటనకంటే ముందు వేషధారణకే తాము ప్రాధాన్యమిస్తామన్నారు. "కపభావనలన్నారుగాని భావ కేవలదగదా!" అన్నారు.

శ్రీ బొప్పిన చెంగ్రాయం వందన మర్పించారు.

పద్దుల పరిశీలన నిరుత్సాహ పరచదు

ఆపిల్బీ వివరణకు సమాధానం

ఢిల్లీ, ఆగస్టు 15: భారత ప్రభుత్వపు పద్దుల పరిశీలన (ఆడిట్) వ్యవస్థను పరిశీలించి, నివేదికను సమర్పించిన అమెరికన్ నిపుణుడు డా॥ పాల్ ఆపిల్బీ ఆడిట్ శాఖ నిర్మాణాన్ని నిబంధనలను కూలంకషంగా పరిశీలించలేదని భారత ఆడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. చాందా చెప్పారు.

ఆడిటర్ జనరల్ నిర్వహించవలసిన బాధ్యత అంతా ప్రధానమైనదికాదని డా॥ ఆపిల్బీ పార్లమెంటుకు అందజేసిన ద్వితీయ నివేదికలో పేర్కొన్నారు. ఆడిటర్లకు ప్రభుత్వ వ్యవహారాలు తెలియవనీ, తెలుసుకోవలసిన అవసరంకూడా ఏమంతి లేదనీ వీరు సూచించారు.

డా॥ ఆపిల్బీ నివేదికను విమర్శించటానికి శ్రీ చాందా నిరాకరించారు. అయితే ఆడిట్, ఉత్పాదనాన్ని మొదలంట వాశివం చేసుందన్న డా॥ ఆపిల్బీ సిద్ధాంతంపై వ్యాఖ్యానిస్తూ, అసమర్థులైన అధికారులు ఆడిట్ నివేదికలకు భయపడి యీ లెఖ్ఖలను కొంతవిరకు కుదించాలని కోరిన విషయం డా॥ ఆపిల్బీ గ్రహించారా అని శ్రీ చాందా ప్రశ్నించారు ఈ అధికారులు, భాధ్యతను స్వీకరించటానికి తటపటాయిస్తున్నారన్న అంశాన్నికూడా అమెరికన్ నిపుణుడు తెలుసుకోలేదని వివరించారు.

తమ నివేదికను సమర్పించేముందు ఆడిట్ శాఖకు సంబంధించిన అధికారులతో చర్చించటం అవసరమనికూడా డా॥ ఆపిల్బీ భావించలేదనీ కొంటే వీరి నివేదిక, ఉదాత్తతి లోపించి అసంబద్ధంగా తయారైందని ఆడిటర్ జనరల్ అన్నారు.

అమెరికాలో కంట్రోలర్ జనరల్ అధికారాలను ఉదహరిస్తూ డా॥ ఆపిల్బీకి అక్కడి అమలో ఉన్న శాసనాల పూర్తి పంజాబం లేదేమో తనిపిస్తున్నదని శ్రీ చాందా సమర్థించారు.

బ్రిటన్‌లోని ఆడిటర్ జనరల్ అధికారాలను వివరిస్తూ అక్కడి యీ అధికారి జరిపే లెఖ్ఖల తనిఖీ (ఆడిట్) కేవలం జమా ఖర్చులను మాత్రమేగాకుండా, వీటిని తీర్చి దిద్దిన మేధ, పొదుపు. నమ్మక స్వభావాలను కూడా తర్కిస్తుందని శ్రీ చాందా చెప్పారు.

అనీతికి పాల్పడిన గెజిటెడ్ ఉద్యోగులు

న్యూఢిల్లీ, ఆగస్టు 16. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలలోను పనిచేసే గజిటెడ్ ఉద్యోగులలో 27 మంది అవినీతికి పాల్పడినట్లు (ఈ ఏడాది ఏప్రిల్ - జూన్ మధ్యకాలంలో) శ్రీ బి. యన్. దాతార్ నేడు రాజ్యసభలో శ్రీమతి సావిత్రినిగం ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గ్రామం క్రుంగిపోతున్నది

భారతీయ చెట్టి పరివారంలో ఒక గ్రామం క్రుంగిపోతున్నట్లు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వంనుంచి సమాచారం చేరిందని శ్రీ కె. డి. మాలవియా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ విషయమై విచారణ జరిపిస్తామని కూడా తెలిపారు.

తపాల కార్యాలయాలు

గ్రామాలలో తపాల కార్యాలయాలు ప్రారంభించడానికి సంబంధించిన నిబంధనలను సడలించే విషయమై ప్రభుత్వం త్వరలో నిర్ణయించగలదని శ్రీ జగజీవనరాం నేడు లోక్‌సభలో శ్రీ భక్త దర్శనకు చెప్పారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం 2 వేలకు మించిన జనాభా గల గ్రామాలలో తపాల కార్యాలయాలు తెరుస్తున్నారని తెలిపారు.

తిరుపతి, ఆగస్టు 18: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కళాశాలలో "భగవద్గీత" పై శ్రీ బ్రహ్మచారి గీతాచార్య ఉపన్యాసాలనిచ్చారు. ఆనుదిన జీవితంలో గీత సంకేతం ఎట్లా ఉపయోగ పడేదీ వివరించారు. డాక్టరు ఎ. భుజంగరావు ఈ ప్రసంగాలను ఏర్పాటు చేశారు.

ఆయుర్వేద కళాశాల: ఔషధ పరిశోధన

సంస్థను స్థాపించడానికి కృషి జరుగుతుందని మంత్రి హామీ

కర్నూలు, ఆగస్టు 16: ఆంధ్ర రాష్ట్రంలో, ఆయుర్వేద కళాశాలను, ఔషధపరిశోధన సంస్థను స్థాపించడానికి, ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ప్రజారోగ్య శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు యీవాళ శాసనసభలో చెప్పారు.

ఆయుర్వేద, హోమియో, యూనాని ప్రకృతి వైద్యుల రిజిస్ట్రేషన్ బిల్లులపై చర్చకు సమాధానమిస్తూ, శ్రీ వెంకట్రావు యీ విషయం వెల్లడించారు.

ఆయుర్వేద, యూనాని, సిద్ధ ప్రకృతివైద్యాలకు ఒక మండలిని, హోమియోవైద్యానికి ఒక మండలిని యేర్పాటుచేయడానికి జిల్లాలో అవకాశం ఉన్నది.

దేశంలో ఉన్న జనాభా అంతటికి అలోపతి వైద్యం అందుబాటులో లేని కారణంవల్ల, ప్రతి ఫీర్కా కేంద్రంలోనూ, ఒక ఔషధాలయాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది. యీ ఫీర్కా ఔషధాలయాలలో నియామకానికి అన్ని రకాల వైద్యులు అర్హులని గుర్తిస్తాము అని శ్రీ వెంకటరావు తెలియజేశారు.

ఆర్థిక తర్జనభర్జనలు లేకుండానే బిల్లును శాసనసభ ఆమోదించింది. వివిధ పార్టీల సభ్యులు నూటపన్నెండు ప్రకారం బిల్లులో కొన్ని సవరణలు చేసినందుకు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. వెంకటరావు ప్రభుత్వాన్ని అభినందించారు.

రాయలసీమ వైద్య మహా మండలి

ధర్మవరం, ఆగస్టు 18: రాయలసీమ అనుభవ ఆయుర్వేద అను పంక్తియ వైద్య మహామండలి కార్యాలయంలో నిన్న శ్రీ టి. వీరభద్రప్ప అధ్యక్షతన ధర్మవరం తాలూకా ఆయుర్వేద వైద్య సర్వసభ్య సమావేశం జరిగింది.

శ్రీ టి. వీరభద్రప్ప సభ్యులను స్వాగతమిస్తూ ఆయుర్వేద వైద్య విధానం గురించి ఉపన్యసించారు. కార్యవర్గం ఎన్నుకున్నారు.

శ్రీ యస్. వెంకటరమణప్ప అధ్యక్షుడు, శ్రీ సి. నన్నూరారెడ్డి ఉపాధ్యక్షుడు, శ్రీ బి. హనుమంతప్ప కార్యదర్శి; [illegible] సహాయ కార్యదర్శులు, సభ్యులు [illegible] వరదప్ప, యం. సుబ్బయ్య [illegible] చిన్నవరప్ప, [illegible] యం. కోనప్ప, [illegible] గారిలు.

చేయాలని అంచనా

చెరువు బాగైన తరువాత, నీటితో కొత్తగా మాగాణి పంటలు పండించే పొలాలపై ఎకరాకు రూ 15 చొప్పున, మెట్ట పంటలు పండించే పొలాలపై ఎకరాకు రూ 10 చొప్పున యిప్పటున్న మాగాణి పొలాలపై ఎకరా 1 కి 7-8.0 నీటి తీర్వ వసూలు చేస్తారు.

శ్రీ చల్లా పిచ్చయ్య శాస్త్రి ప్రతిభ

శ్రీపూర్ణప్రజా చార్యుల ప్రశంస

గుంటూరు, ఆగస్టు 15: "అభినవ జయదేవ" శతావధాని శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రి పట్టిపుగార్యుత్సవం పాన్నూరులో 17 వ తేదీ నుండి మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ సందర్భంలో ఆయనను అభినందించేందుకు అఖిల సాహిత్య కళాభివర్ధక ఆంధ్ర పంపత్ స్వాతంత్ర్యదినం ఒక సరూ వేశాన్ని ఏర్పాటు చేసింది. సరూ వేశానికి శ్రీ పశిలూర్ని ప్రజాచార్యులు అధ్యక్షత వహించారు.

శ్రీ యం. రామయ్య ప్రార్థన శ్లోకాలు గానం చేశారు. కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి శ్రీ పిచ్చయ్య శాస్త్రికి సభికులకూ స్వాగతం పలికారు.

శ్రీ పూర్ణ ప్రజాచార్యులు మాట్లాడుతూ శ్రీ పిచ్చయ్య శాస్త్రి మహాకవుల శ్రేణికి చెందిన వారని కొనియాడారు. మృదుమధుర శైలిలో భావగాంభీర్యాన్ని కలగాంభీర్యాన్ని మేళవించి కావ్యవ్యాసంగం చేశారని అన్నారు.

శ్రీ కలూరి వీరభద్రశాస్త్రి శ్రీ పిచ్చయ్య శాస్త్రిని అభినందిస్తూ వాఙ్మయ రంగానికి వారు చేసిన అపార సేవను ప్రశంసించారు. శివ సంప్రదాయాన్ని పాటించి ప్రాచీన ఆధునిక రీతులను మేళవించి కావ్యరచన చేశారన్నారు.

అనంతరం శ్రీ పిచ్చయ్య శాస్త్రి తాము రచించిన "రామాయణ పాత్ర ప్రశంస", "కృష్ణ ప్రభావం", "ఉపదేశం" మొదలైన కావ్యాలనుంచి కొన్ని రసభద్రపాలను గానం చేశారు.

కొండారెడ్డిపల్లి చెరువు మరమ్మతులు:

కర్నూలు, ఆగస్టు 16: నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకా కొండారెడ్డిపల్లి గ్రామంలో గండిపడి పాడైపోయిన చెరువు మరమ్మతు అంచనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రత్యేక, పరోక్షపు ఖర్చులతో సహా, యీ చెరువును మళ్లీ ఉపయోగపడేట్లు చేయడానికి రూ 45,980 వ్యయం [illegible]

బ్రహ్మాండమైన విడుదల శుక్రవారం 17-వ తేదీ ఆగస్టు

అశోక్ & రాజకుమారి - మద్రాస్

రోజూ 3 ఆటలు: మ॥ 3, సా॥ 6-15, రా॥ 9-30.

గురుదత్ నిర్మించిన

"సి. ఐ. డి."

వేటాడబడిన వేటగాని గాథ!!

తారాగణం: దేవానంద్, వహీదా రెహమాన్, షీలా, జానీ వాకర్

సంగీతం:-ఎ. పి. నయ్యార్. దర్శకత్వం:-రాజా ఖోస్లా.

హృదయాలను కరగించి, కదుపుబ్బ నవ్వించే సంగీత రసభరితమైన అపరాధ పరిశోధక చిత్రరాజం.

బ్రహ్మాండమైన విడుదల శుక్రవారం 17-వ తేదీ ఆగస్టు

సెలక్ట్ - మద్రాసు

రోజూ 3 ఆటలు: మ॥ 3, సా॥ 6-15, రా॥ 9-30.

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్

"అమానత్"

తారాగణం:
* భరత్‌భూషణ్
* చాంద్ ఉస్మానీ
* ఆశా మధుర్
* నజీర్ హుసేన్
* ప్రాణ్

దర్శకత్వం:—అరవింద్ సేన్. సంగీతం:—సలీల్ చౌధురి.

మరుపురాని పన్నెండు పేళులలో, చెవులకు ఆకర్షణీయమైన సంగీతము కూడుకొన్న మహా త్తరమైన గాథ.

ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ వారి విడుదల.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras. 1. Editor S. Sambhu Prasad.